RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 83 గురువారం 06 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక'
# విడుదల చేసిన కేటీఆర్



- కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే కూర్చుంటున్నారన్న కేటీఆర్
- హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అత్యంత భద్రత కలిగిన నగరంగా తయారు చేశారన్న కేటీఆర్
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ పెరిగిందన్న కేటీఆర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక నివేదికను విడుదల చేశారు. 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' పేరుతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఫ్లైఓవర్ అయినా నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే రేవంత్ రెడ్డి - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి సవాల్‌పై
## కిషన్ రెడ్డి ఘాటు స్పందన




ముందు ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని కిషన్ రెడ్డి డిమాండ్

కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య

తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు

కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య
# ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి

జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి

- బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది
- ఈ విషయాన్ని కవిత చెప్పారు
- బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శ



బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. - మిగతా 2 లో

## ఓటు చోరీతోనే బిహార్‌లో
## ప్రభుత్వ ఏర్పాటు




బిహార్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రియాంక గాంధీ

20 ఏళ్ల పాలనపై ప్రజలు విసుగుచెందారని తెలుసుకున్న ఎన్‌డీఏ

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో
# 100 శాతం టీవీకేదే గెలుపు



- అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుంది
- నటుడు విజయ్ ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే అంశంపై నిర్ణయం విజయ్‌దే: టీవీకే

తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి బలమైన ప్రత్యామ్నాయం టీవీకే అని ఆ పార్టీ చీఫ్ , సినీ నటుడు విజయ్ అన్నారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుందని తెలిపారు. ఆ పోరులో టీవీకే 100 శాతం గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కరూర్ తొక్కిసలాట ఘటనపై ఏక సభ్య కమిషన్‌ను తొందపాటుగా నియమించడాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. మహాబలిపురంలో టీవీకే పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ మీటింగ్‌లో - మిగతా 2 లో

## 1,314 మంది అభ్యర్థులు
# 3.75కోట్ల మంది ఓటర్లు

- తొలిసారి బిహార్ బరిలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సారథ్యంలోని జనసురాజ్ పార్టీ
- అధికారం నిలబెట్టుకోవాలని పావులు కదుపుతున్న బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, మళ్లీ పీఠం దక్కించుకోవాలని



బిహార్ తొలి విడత సమరానికి రంగం సిద్ధమైంది. 243 స్థానాలకుగాను తొలి దశలో 121 నియోజకవర్గాలకు గురువారం ఓటింగ్ జరగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. అధికారం నిలబెట్టుకోవాలని పావులు - మిగతా 2 లో

## విజయవాడలో
# 'వసంతం-2025'



- చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం
- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- 'కొత్తూరు వసంత వర్ణ' నూతన బ్రాండ్ ఆవిష్కరణ
- సహజసిద్ధ రంగులతో తయారైన కొత్త బ్రాండ్

విజయవాడ నగరంలోని ఎంజీ రోడ్డులో ఉన్న శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన 'వసంతం-2025' చేనేత, చేతివృత్తుల ప్రదర్శనను రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సహజ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' అనే నూతన చేనేత బ్రాండ్‌ను ఆవిష్కరించారు. - మిగతా 2 లో

## అభివృద్ధి పనులపై
# ఫోకస్ పెట్టండి..

- ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు
- ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



# సంపాదకీయం

## నోబెల్ బహుమతుల్లో మన ఉనికి ఏదీ?



ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా నోబెల్ బహుమతులు పశ్చిమ దేశాలకు – అందులోనూ ఎక్కువగా అమెరికా, యూరప్ దేశాల్లోని విశ్వవిద్యాలయాలకు చెందిన ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా నోబెల్ బహుమతులు పశ్చిమ దేశాలకు – అందులోనూ ఎక్కువగా అమెరికా, యూరప్ దేశాల్లోని విశ్వవిద్యాలయాలకు చెందిన శాస్త్రవేత్తలకు లభించాయి. మానవజాతి మేలుకోసం మహత్తరమైన కృషి చేసిన వారికి ప్రతి ఏటా ఇచ్చే ఈ ప్రతిష్టాత్మక నోబెల్ పురస్కారం మన భారతీయులకు ఎందుకు రావట్లేదు? ప్రపంచ వ్యాప్తంగా 1901 నుంచి 2025 మధ్య నోబెల్ విజేతలుగా నిలచిన 990 మంది వ్యక్తులలో కేవలం 12 మంది మాత్రమే భారతీయులు, భారత మూలాలు ఉన్నవారు ఉండటం నిరాశ కలిగించే విషయం. ఎందుకీ పరిస్థితి? మరోవైపు పశ్చిమ దేశాలకు చెందిన విశ్వవిద్యాలయాలు ప్రధానంగా అమెరికా, ఐరోపాకు చెందిన పలు విశ్వవిద్యాలయాలు అప్రతిహతంగా నోబెల్ బహుమతి విజేతల జైత్రయాత్రను కొనసాగిస్తు ఉండటం ఆశ్చర్యం కలిగించే విషయం. ఇందుకు ప్రధాన కారణం%–% రెండో ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా అత్యంత ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలను ప్రపంచం నలుమూలల నుండి తన వైపునకు ఆకర్షించడం. ప్రపంచ యుద్ధాల తర్వాత అనేకమంది పరిశోధకులు అవకాశాల కోసం అమెరికాకు వలస వెళ్లారు. ఈ బ్రెయిన్ గెయిన్ అమెరికాకు వరంగా మారింది. అగ్రశ్రేణి ప్రతిభావంతులు, అత్యుత్తమ మేధావులు, ప్రతిభావంతులైన పరిశోధకులకు అమెరికన్ విశ్వవిద్యాలయాలు ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలికాయి. ఫలితంగా శాస్త్ర పరిశోధనలు కొత్త పుంతలు తొక్కాయి. అమెరికన్ విశ్వవిద్యాలయాల ప్రాంగణంలో బలమైన పరిశోధనల సంస్కృతి ఆవిర్భవించింది. అద్భుతమైన మౌలిక వసతులతోపాటు, పెద్ద ఎత్తున నిధులు సమకూర్చడంతో ఆయా శాస్త్ర రంగాల్లో ప్రాథమిక, మౌలిక పరిశోధనలు పెరిగాయి. శాస్త్రవేత్తలు తక్షణ ఫలితాల కోసం గాక దీర్ఘకాలిక ఆవిష్కరణల కోసం ప్రత్యేకంగా పనిచేయటం సాధ్యమైంది. స్వేచ్ఛ, సృజనాత్మకత, హేతుబద్ధత, విమర్శనాత్మక ఆలోచన పునాదులుగా అమెరికన్ విశ్వవిద్యాలయాలు బలమైన విజ్ఞాన కేంద్రాలుగా అవతరించాయి. 1901 నుండి 2025 వరకు అత్యధికంగా 427మంది నోబెల్ విజేతలు అమెరికా నుంచే రావటం గమనార్హం. హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్, కాలిఫోర్నియా, చికాగో, కొలంబియా, ప్రిన్స్‌టన్, యేల్ విశ్వవిద్యాలయాలు నోబెల్ బహుమతి విజేతలకు శాశ్వత చిరునామాలుగా నిలిచాయి. విశ్వవిద్యాలయాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నోబెల్ విజేతలకు చోదకశక్తిగా మారింది.సాధారణంగా – భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వైద్య శాస్త్రం, శరీర ధర్మ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం... తదితర రంగాలలో ప్రాథమిక, మౌలిక పరిశోధనలు, ఆవిష్కరణలు నోబెల్ బహుమతి విజయాలకు దారితీస్తాయి. అమెరికాలో 20వ శతాబ్దం మధ్యకాలం నుండి ఈ ప్రాథమిక, మౌలిక పరిశోధనలకు అపారమైన పెట్టుబడులు పెడుతున్నారు. మన దేశంలో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. ఇక్కడ విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల సంఖ్య విస్తృతంగా ఉన్నా అవి పలు సమస్యలతో నిత్యం సతమతమవుతూ ఉంటాయి. ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన విశ్వవిద్యాలయాలు పరిశోధనల మీద ఆధారపడే వ్యవస్థలుగా కాక, పరీక్షల మీద, పాఠ్యాంశాల కంఠస్థం మీద ఆధారపడే వ్యవస్థలుగా రూపొందటంతో సమస్య మరింత జఠిలమైంది. విజ్ఞాన శతాబ్దంగా పిలువబడుతున్న 21వ శతాబ్దంలో మన విశ్వవిద్యాలయాలు ఇంకా భావ దారిద్ర్యంతో, బూజుపట్టిన ఆలోచనలతో, సవర్ణ ఆధిపత్య అగ్రహార భావజాలంతో కునారిల్లుతున్నాయి. దీనికి తోడు అరకొర నిధులు, మౌలిక వసతుల కొరత, వివక్ష, అణచివేత, ఆశ్రిత పక్షపాతం వంటివి వినూత్న పరిశోధనలకు, ఆవిష్కరణలకు ప్రధాన అవరోధంగా నిలుస్తున్నాయి. ఈ పరిస్థితి మారాలి. అలాగే బడ్జెట్‌లో పరిశోధనలకు కేటాయిస్తున్న నిధుల మొత్తాన్ని పెంచాలి. అభివృద్ధి చెందిన దేశాలు తమ బడ్జెట్లో ఎక్కువ భాగం పరిశోధనలకు కేటాయిస్తున్నాయి. ఇజ్రాయిల్ 5.56శాతం, దక్షిణ కొరియా 4.9శాతం, అమెరికా 3.46శాతం, జపాన్ 3.3శాతం, చైనా 2.1శాతం పరిశోధనల కోసం ఖర్చు పెడుతున్నాయి. కానీ మన దేశం 0.64శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నది. భారతదేశ పరిశోధనా వ్యవస్థ ప్రధానంగా%–% అంతరిక్షం, రక్షణ, ఫార్మా, వ్యవసాయ రంగాల్లో కేంద్రీకృతమై గణనీయ అభివృద్ధిని సాధించింది. కానీ ప్రాథమిక మౌలిక పరిశోధనలు, ఆవిష్కరణలలో ఇంకా వెనుకబడే ఉంది. ఈ దిశగా మన దేశ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగితే సత్ఫలితాలను సాధించవచ్చు.


## విజయవాడలో వసంతం 2025

**మొదటిపేజీ తరువాయి** – ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు, చేతివృత్తుల వారు రూపొంది ంచిన ఉత్పత్తులను 70కి పైగా స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేశ్ అక్కడి స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తులను పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి వారి నైపుణ్యాన్ని అభినందించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించాను. మన కళాకారుల ప్రతిభ అద్భుతంగా ఉంది. ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' బ్రాండ్‌ను ఆవిష్కరించడం ఆనందదాయకం" అని తెలిపారు. చేనేత కళకు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది ఈ విషయాన్ని కవిత చెప్పారు

**మొదటిపేజీ తరువాయి** – ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈ–కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.

## జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన కేటీఆర్



**మొదటిపేజీ తరువాయి** – కూర్చుని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేటు 41 శాతం, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 శాతం పెరిగిందని ఆయన ఆరోపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పట్టపగలు నేరాలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెట్టి బెదిరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. నగరంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని విమర్శించారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి, హోంమంత్రి అయినా, ఆయన చేతిలో పవర్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ముంబై పోలీసులు వచ్చి చర్లపల్లిలో రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఎవరు చెత్త నగరంగా మార్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లేకుంటే ముస్లింలు లేరనే అభిప్రాయం రేవంత్ రెడ్డికి ఉందని, ఈ భ్రమ నుంచి ముఖ్యమంత్రి బయటకు వస్తే మంచిదని హితవు పలికారు. మనది లౌకికవాద దేశమని అన్నారు. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నా లేకపోయినా ముస్లింలు ఉంటారని అన్నారు.

## అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టండి.. అధికారులకి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి** – గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం ఏపీలో



జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.ఎ.ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్.

## 1,314 మంది అభ్యర్థులు- 3.75కోట్ల మంది ఓటర్లు

**మొదటిపేజీ తరువాయి** –
కదుపుతున్న బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, మళ్లీ పీఠం దక్కించుకోవాలని సర్వశక్తులు ఒడ్డుతున్న నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ మధ్య గట్టిపోటీ నెలకొంది. అయితే రాజకీయ వ్యూహకర్తప్రశాంత్ కిషోర్ సారథ్యంలోని జనసురాజ్ పార్టీ తొలిసారి బిహార్ బరిలో దిగింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభావంపై ఉత్కంఠ నెలకొంది.బిహార్ 243 నియోజకవర్గాలు ఉండగా 18జిల్లాల పరిధిలోని 121 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న ఓటింగ్, సాయంత్రం 6గంటలకు ముగియనుంది. భద్రతా కారణాలతో సిమ్రిబఖ్తియా ర్‌పుర్, మహిషి, తారాపుర్, ముంగర్, జమల్‌పుర్, సూర్యగర్హ నియోజకవర్గంలోని 56 పోలింగ్ బూత్‌ల్లో ఓటింగ్ సాయంత్రం 5గంటలకే ముగియనుంది. తొలి విడతలో 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 3.75కోట్ల మంది బిహారీలు వారి భవితవ్యాన్ని తేల్చనున్నారు. అందులో 122 మంది మహిళా అభ్యర్థులు కాగా జన్ సురాజ్ పార్టీ తరఫున ఓ ట్రాన్స్‌జెండర్ కూడా బరిలో ఉన్నారు. తొలి విడతలో ఓటువేయనున్న 3.75 కోట్లమంది కోసం కేంద్ర ఎన్నికల సంఘం 45వేల 341పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో 36వేల 733 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. 10.72లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు. ఈ విడతలో ఎన్డీయే భాగస్వామ్యపక్షం జేడీయూ అత్యధికంగా 57 స్థానాల్లో పోటీ చేస్తుండగా నుంచి 48 మంది, తరపున 14 మంది, రాష్ట్రీయ లోక్‌మోర్చా తరపున ఇద్దరు బరిలో ఉన్నారు. మహాగఠ్‌బంధన్‌కు సంబంధించి అత్యధికంగా 73చోట్ల పోటీచేస్తుండగా కాంగ్రెస్ నుంచి 24మంది, తరపున 14 మంది రంగంలో ఉన్నారు. తొలిసారి బిహార్ ఎన్నికల బరిలో దిగిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సారథ్యంలోని జన్‌సురాజ్ పార్టీ నుంచి 119 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. రాజపకర్, బచ్వారా, బెల్దౌర్, గౌరాబౌరం, బిహార్ షరీఫ్ స్థానాల్లో మహాగఠ్‌బంధన్‌లోని భాగస్వామ్య పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్, కూటమి అభ్యర్థులతో పరస్పరం తలపడుతున్నాయి. బిహార్ తొలి విడతలో ప్రధాన కూటముల తరపున పలువురు ప్రముఖులు బరిలో ఉన్నారు. నీతీశ్‌కుమార్ సర్కార్‌లోని 16 మంది మంత్రులు మరోసారి తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. అందులో ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాసహా బీజేపీకి చెందిన 11మంది మంత్రులు ఉన్నారు. సామ్రాట్ చౌదరీ తారాపుర్ నుంచి, విజయ్‌కుమార్ సిన్హా లఖిసరాయ్ నుంచి పోటీ చేస్తున్నారు. మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీయాదవ్ మూడోసారి రాఘోపుర్ నుంచి బరిలో నిలిచారు. ఆయన సోదరుడు, మాజీమంత్రి తేజ్‌ప్రతాప్‌యాదవ్ మహువా నుంచి పోటీచేస్తున్నారు. రఘునాథ్‌పుర్‌లో రాజకీయనేతగా మారిన గ్యాంగ్‌స్టర్ దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు ఒసామా సాహబ్ ఆర్జేడీ తరఫున పోటీ చేస్తున్నారు. నలందలో జేడీయూ తరఫున ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రవణ్‌కుమార్ ఎనిమిదోసారి రంగంలో ఉన్నారు. తొలిసారి ఎన్నికల బరిలో దిగిన జానపద కళాకారిణి మైథిలీ ఠాకూర్ బీజేపీ అభ్యర్థిగా అలీనగర్ నుంచి, కేసరిలాల్ యాదవ్‌గా సుపరిచితుడైన భోజ్‌పుర్ నటుడు–గాయకుడు శత్రుఘన్ యాదవ్ చాప్రా నుంచి పోటీలో ఉన్నారు. ఈనెల 11న మిగతా 122స్థానాలకు రెండోవిడతలో పోలింగ్ జరగనుంది. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ తర్వాత తొలిసారి బిహార్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 125 స్థానాలు గెలుపొంది అధికారం చేపట్టగా మహాగఠ్‌బంధన్ 110సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం టీవీకేదే గెలుపు

**మొదటిపేజీ తరువాయి** –
పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాట జరిగిన తర్వాత పార్టీ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుందని, కానీ ఇవన్నీ తాత్కాలికమేనని చెప్పారు. వీటన్నింటిని పరిష్కరించుకుందామని తెలిపారు. ప్రజల రూపంలో దేవుడు, ప్రకృతి మనతో ఉన్నారని, ఇంకెవ్వరూ మనల్ని ఆపలేరని అన్నారు. తొక్కిసలాట ఘటన తనను ఎంతో కలిచి వేసిందని చెప్పారు. జనరల్ కౌన్సిల్ మీటింగ్ ప్రారంభానికి ముందు తొక్కిసలాట మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకుముందు ఈ సమావేశంలోనే 12 తీర్మానాలను పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా విజయ్?ను ఎన్నుకుంటూ చేసిన తీర్మానం కూడా ఉంది. ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే అంశంపై నిర్ణయాన్ని పూర్తిగా విజయ్‌కే అప్పగిస్తూ తీర్మానించింది. సెప్టెంబర్? 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార సభ తీవ్ర విషాదాన్ని నింపింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటలో జరిగి 41 మంది మృతి చెందగా, మరో 60 మందికిపైగా గాయపడ్డారు. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ఘటనపై దర్యాప్తును తొలుత సిట్ చేపట్టింది. అయితే, దీనిని సవాల్ చేస్తూ టీవీకే సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సిట్‌పై తమకు నమ్మకంలేదని, ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించాలని కోరింది. పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు బాధ్యతను సీబీఐకి అప్పగిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కాగా, ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులు బాధిత కుటుంబాలు, ప్రత్యక్ష సాక్షులతోపాటు స్థానికుల నుంచి వాంగ్మూలాలను సేకరిస్తున్నారు. తాజాగా సోమవారం సీబీఐ అధికారులు తమిళగ వెట్రి కళగం




ప్రధాన కార్యాలయానికి వెళ్లినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట ఘటన జరిగిన సందర్భంలో పార్టీ ప్రచారానికి హాజరైన నేతలకు సంబంధించిన వివరాలు, కార్యక్రమానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు టీవీకే పార్టీ నేత నిర్మల్ కుమార్ వెల్లడించారు. ఇంకా పలువురు నేతలను కూడా వారు విచారించినట్లు సమాచారం. ప్రచార సమయంలో తొక్కిస లాటకు గల కారణాలు తెలుసుకోవడానికి సీబీఐ అధికారులు అధు నాతన 3 లేజర్ స్కానింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వివరించాయి. మరోవైపు ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరప డానికి దాదాపు 306 మందిని విచారించనున్నామని, ఇందుకుగాను వారందరికీ సమన్లు జారీ చేశామని అధికారులు తెలిపారు.

## ఓటు చోరీతోనే బిహార్‌లో ప్రభుత్వ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి** – బిహార్‌లో ఓటు చోరీ ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఎన్‌డీఏ కోరుకుంటోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. 20 ఏళ్ల పాలనపై ప్రజలు విసుగుచెందారని తెలుసుకున్న ఎన్‌డీఏ, ఓట్లు చోరీ పాల్పడుతోందని విమర్శించారు. బిహార్‌లోని చంపారణ్ జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని ప్రస్తుత పరిస్థితి బ్రిటిష్ రాజు కాలాన్ని తలపిస్తోంది. హరియాణాలో జరిగిన ఓటు చోరీ ఉదంతాన్ని ప్రజలకు నా సోదరుడు రాహుల్ వివరించారు. ఎన్‌డీఏ ప్రతిదీ నాశనం చేస్తుంది. భవిష్యత్తులో ఎన్నికలు కూడా జరుగుతాయా లేదా అన్న అనుమానం కలుగుతోంది. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? వారిని అధికారం నుంచి తరిమికొట్టండి. బిహార్‌లో నేరాలు, అవినీతి, యువత విద్యపై దృష్టి పెట్టడం కన్నా, కాంగ్రెస్ పోస్టర్‌లో తేజస్వీ యాదవ్ ఫోటో ఎందుకు లేదన్నదానిపైనే ప్రధాని మోదీ ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?ను ప్రధాని మోదీ తన ఎన్నికల ర్యాలీల వేదికలపై కూడా పక్కన ఉంచుకోరు' అని ప్రియాంకా వ్యాఖ్యానించారు. గుజరాత్‌లోనే పరిశ్రమలు– బిహార్ నిర్లక్ష్యం : ప్రియాంక గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సొంత రాష్ట్రమైన గుజరాత్?లోనే పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని, బిహార్?ను నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రియంకా గాంధీ ఆరోపించారు. 'గుజరాత్‌లోనే పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయంటేనే వారి ఉద్దేశం అర్థం చేసుకోండి. భూమి, వనరులను కార్పొరేట్లకు అప్పగించే వారు పేదల కోసం ఎప్పటికీ పనిచేయరు. మోదీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అంబానీ, అదానీల కోసం పని చేస్తుంది. ఎన్నికలు సమీపిస్తేనే ప్రజల దగ్గరకు వస్తుంది. పన్నులు, వ్యవసాయంలో అధిక ఖర్చులు కారణంగా బిహార్? రైతులు ఆదాయాన్ని పెంచుకోలేపోతున్నారు. మోదీ పాలనలో రైతులకు కనీస మద్దతు ధర దొరకడం లేదు. అప్పులు తీర్చడంలో జీవితమంతా గడుస్తోంది. అయితే కొందరు పెద్ద వ్యాపారుల అప్పులు మాత్రం మాఫీ అవుతున్నాయి' అని ప్రియాంక గాంధీ విమర్శించారు బిహార్‌లో నిరుద్యోగం అధికంగా ఉండటం వల్లే యువత రాష్ట్రాన్ని విడిచి వలస వెళ్తున్నారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఇక ఎన్?డీఏ తీసుకొచ్చిన అగ్నిపథ్? పథకం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆరోపించారు. నాలుగేళ్ల తర్వాత వారు నిరుద్యోగులవుతున్నారని అన్నారు. బిహార్?లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ప్రియంకా గాంధీ తెలిపారు. ప్రతి పేద కుటుంబంలో కనీసం ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. అలాగే ప్రభుత్వ విభాగాల్లో లక్షల కొద్దీ ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ఒక ఇల్లు లేదా 3.5 డెసిమల్ భూమి ఇస్తామని అన్నారు. అది మహిళల పేరు మీదనే ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనిదినాలను రెండింతలు పెంచుతామని, అలాగే పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకొస్తామని చెప్పారు.

## రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన

**మొదటిపేజీ తరువాయి** – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా? కాళేశ్వరం కేసుపై విచారణ జరిపిస్తామని మేం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. ముందు మీరు ఇచ్చిన హామీల గురించి మాట్లాడండి. ఆ తర్వాత మిగతా విషయాలు చర్చిద్దాం" అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులను సీబీఐ అరెస్ట్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీలోగా వారిద్దరినీ సీబీఐతో అరెస్ట్ చేయించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

గురువారం 06-11 - 2025

# సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు అప్రమత్తంగా ఉండండి



నేటి సమాజం ఆధునికపోకడలో వేగంగా దూసుకపోతుంది, ఏది మంచి ఏది చెడ్డది అనే తెలియని స్థితిలలో సమాజం వెళ్ళిపోతుంది, నిజామా అబ్బదమా అనేది గ్రహించడంతో విఫలం అవుతున్నారు, ఆశకు అత్యాశకు తేడా తెలియని ఆలోచనలలో చాలామంది ఉంటున్నారు, ఎవ్వరికి వాళ్ళు మేము గుర్తింపు పొందాలి, అందరి కన్నా నేనే గొప్పగా ఉండాలి అనే పోకడతో ఎవ్వరికి వాళ్ళు ఆలోచిస్తూ సాగుతున్నారు, అందులో కూరుకుపోయి జీవితాలను కోల్పోతున్నారు, అందులో భాగంగానే బెట్టింగ్ లో డబ్బులను కోల్పోయి సర్వసవం కోపోయినవాళ్లు ఉన్నారు, బలవర్మరణాలు తీసుకున్నవాళ్ళు ఉన్నారు, కారణం ఒక్కటే బెట్టింగ్ కి ప్రమోషన్స్ చేసినవాళ్ళే ఈ అనర్థాలకు కారణం, బెట్టింగ్ అప్స్ ప్రమోషన్ చేయడానికి కోట్లరూపాయలు రెమ్యూనరేషన్ తీసుకోని బెట్టింగ్ అప్స్ కి ప్రమోషన్స్ చేశారు, ఈ బెట్టింగ్ కు ప్రమోషన్స్ చేయడం వలన ఆకర్షణలకు లోనై బలైనవాళ్లు ఎందరో ఉన్నారు. ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకునే సమయానికి ఎవ్వరికి వాళ్ళు మాకు తెలియకుండా చేశాము అని అనేస్తున్నారు. ఆ కోవలోకే వెళ్తున్నారు సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు అంటే సోషల్ మీడియాలో తమ విశ్వసనీయత మరియు అధిక సంఖ్యలో అనుచరుల ద్వారా ప్రజలను ప్రభావితం చేయగల వ్యక్తులు, రకరకాల కంటెంట్స్ సృష్టించి సమాజానికి చేరవేస్తుంటారు, కానీ వాళ్ళు ప్రచారం చేసే ప్రకటనల విషయాలలో నిజం ఉందా లేదా, ప్రమోట్ చేసే వస్తువు నాణ్యమైనదా లేదా, ఎదుటివారు చెప్తున్నది నిజామా అబ్బదమా అనేది గ్రహించడం లేదు. వేలలో, లక్షలలో ఫాల్లోవర్లు ఉన్నారు, వేలలో లైక్స్ , కామెంట్స్ చేసేవాళ్ళు ఉన్నారని, వేలలో, లక్షలలో రెమ్యూనరేషన్ తీసుకోని ప్రచార కర్తగా ఉంటూ ప్రచారం చేస్తున్నారు. నిజంగా సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు చెప్పింది నిజమే ఉండొచ్చు అని నమ్మి ఆ సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు చెప్పినట్టు ఫాలో అవుతున్నారు. మరి నష్టం వస్తే మీ మాట నమ్మి నష్టపోయినవాళ్లకు ఎవరు సమాధానం చెప్తారు, యు ట్యూబర్ చెప్పినట్టు విని నష్టపోయినవాళ్లు ఎవరైనా కోర్టు మెట్లు, పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కితే ఏమిటి సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు పరిస్థితి, ఇదే సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ ని మరో సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు వాళ్ళ కంటెంట్ గా వాడుకునే అవకాశం ఉంటుంది. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు మీరు సాధించున్న పేరు, విజయం నష్టపోకుండా జాగ్రత్తలు వహించండి, మీరు చేసే కంటెంట్ ఏదైనా సరే పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే ప్రమోషన్స్ చేయండి. మీరే కంటెంట్ కాకుండా ఉండండి. మిమ్మల్ని నమ్మి మీ మాటకు గౌరవం ఇచ్చే ప్రతి ఒక్క పాలోవర్ కు జవాబుదారిగా ఉండండి. యు ట్యూబ్ ఇన్ఫ్లూయెన్సర్లుగా మీరు అన్ని తెలుసుకోకుండా ప్రచారం చేసి, నష్టం వచ్చాక నాకు ఏమి తెలియదు అని అనకుండా ఉండేలా చూసుకోండి. మీరు కష్టపడి సాధించుకున్న విజయాన్ని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విజయాన్ని కాపాడుకోండి. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లుగా మీరు మంచిని ప్రమోట్ చేయండి, సమాజానికి జాగ్రత్తలు తెలియజేయండి, సమాజంలో మీకు ఉన్న గుర్తింపుని మరింత పెంచుకోండి.

డాక్టర్. వై. సంజీవ కుమార్,
ఫౌండర్ & ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్.
9393613555,
9493613555.



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపే లక్ష్యంగా సహెచ్ యాదయ్య ప్రచారం



**జూబ్లీహిల్స్, తెలంగాణ సేన న్యూస్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీరామ్ నగర్ కాలనీ పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న ఆందోళన సంయుక్త కిసాన్ మోర్చా



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం పశ్యపద్మ అధ్యక్షతన హైదరాబాద్ రాజ్ బహదూర్ గౌడ్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి టీ సాగర్, మండలి వెంకన్న, ఎం బిక్షపతి, వి ఉపేందర్ రెడ్డి, జక్కుల వెంకటయ్య, బి రాము, ఈ విజయ్ పాల్గొన్నారు. కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26న జిల్లా కేంద్రాలలో కార్యక్రమాలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. కార్పొరేట్ కంపెనీల దోపిడీకి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని నాలుగు లేబర్ కోడ్లలకు వ్యతిరేకంగా బ్లాక్ డేని పాటించడం, విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ఉపసవరించాలని,రుణమాఫీ చట్టం చేయాలని, తదితర డిమాండ్లపై పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.

## విద్యార్థులకు అండగా బండి సంజయ్...



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 5 (తెలంగాణ సేన) :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల ఫీజు భారం కారాదని, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం నావంతుగా ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల ఫీజును నా వేతనం నుండి చెల్లించాలని నిర్ణయం తీసుకున్నాను. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 12,292 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్నారు.

కరీంనగర్ జిల్లా - 4,847 మంది, సిరిసిల్ల జిల్లా - 4,059 మంది, సిద్ధిపేట జిల్లా - 1,118 మంది,జగిత్యాల జిల్లా - 1,135 మంది , హన్మకొండ జిల్లా - 1,133 మంది. ఈ విద్యార్థులందరి పరీక్ష ఫీజుల కోసం సుమారు ?15 లక్షలు అవసరం. ఈ మొత్తాన్ని నా వేతనం నుండి పూర్తిగా భరించాలనే నిర్ణయం తీసుకున్నాను. ఇప్పటికే ఇందుకు సంబంధించిన లేఖలను ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపించాను. దేశాన్ని అభివృద్ధి పథం పట్టిస్తున్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రేరణతో వికసిత్ భారత్ కల సాకారం చేయడంలో నా వంతు బాధ్యతగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

## భక్తితో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు



**సికింద్రాబాద్, నవంబర్ 5 తెలంగాణసేన** : భోలక్ పూర్ లోని శ్రీ దుర్గా భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి విశేషముగా అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు, మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ సురేష్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాములు, బిఆర్ఎస్ నాయకులు నాగలక్ష్మి, సంతోష్, ప్రేమ్ కుమార్, గుడి పూజారులు శివ, రాజు, శ్రీనివాస్, లక్ష్మణ్ భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ మర్కజ్ ఖురేషి సంఘం నూతన అధ్యక్షుడికి సన్మానం



**సికింద్రాబాద్, నవంబర్ 5, తెలంగాణసేన:** నేషనల్ మర్కజ్ జామియతుల్ ఖురేషి, తాడ్ బండ్, హైద్రాబాద్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహమ్మద్ రబ్బానీ ఖురేషి కి అభినందనలు వెలువెత్తాయి. బన్సీలాల్ పేట్ డివిజన్ కు చెందిన మహమ్మద్ అయూబ్ ఖురేషి, మహమ్మద్ కరీం ఖురేషి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు షేక్ జావేద్ లు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న ఆలయం లో లక్ష దీపాలతో కార్తీక దీపోత్సవ కార్యక్రమం...







**వేములవాడ, నవంబర్ 5 (తెలంగాణ సేన) :** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుచున్న కార్తీక మాస కార్యక్రమాలలో భాగంగా నేడు అనగా తేది:05.11.2025 రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యం లో భీమేశ్వర ఆలయం మరియు భీమేశ్వర సదన్ పరిసర ప్రాంతాలలో సామూహిక లక్ష దీపోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారితో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మరియు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి గార్లు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్తీక దీపోత్సవం లో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు అధికారులు వాయనం, పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు మరియు స్వామివారి ఫోటోలను అందజేశారు.

## రామాలయంలో ఘనంగా కార్తీక సందడి



**ముధోల్:నవంబర్ 05:తెలంగాణ సేన న్యూస్** : ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో రామాలయంలోని కార్తీక మాసం పునస్కరించుకొని పౌర్ణమి సందర్భంగా మహిళలు భక్తులు పాల్గొని కోటి దీపాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి రామాయణ అర్చకులు కాట్ల ప్రసాద్ గారు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక మాసం ప్రారంభం నుంచి నిత్యం ఆకాశ దీపాన్ని వెలిగించడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి, మాట్లాడుతూ... కార్తీక మాసం ప్రారంభం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించినందుకు భక్తులకు గ్రామస్తులు సుబ్బక్షంగా ఉండాలి పాడిపంటలు పండాలి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి, కార్యక్రమాన్ని విజయవంతం ఆల్ ఐ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నిత్యం సహకారాలు అందించిన బొంగు సాయిల్, కండెల అశోక్ గారు మిద్దె సాయిల్ షాంబు భోజన్న అధిక సంఖ్యలో మహిళలుఅధిక సంఖ్యలో మహిళలున్నారు నిత్యం ఆలయ పూజ విధానంకు అందిస్తున్న రావుల సునీతగారికి కృష్ణ వెంకీ కు ధన్యవాదాలు తెలిపారు.

## గౌడ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

### - జిల్లా అధ్యక్షులు చేవూరి కనుక గౌడ్



**ముధోల్:05నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** గౌడ కులస్తుల అన్ని రంగాల్లో అభివృద్ధికి చెందాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చేవూరి కనక గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ గౌడ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇటీవలే నూతనంగా జిల్లా అధ్యక్షులుగా చేవూరి కనుక గౌడ్, కార్యనిర్వాక అధ్యక్షులుగా ముష్కం అశోక్ గౌడ్, రాష్ట్ర కోశాధికారిగా గర్గుల మురళి గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ముధోల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆకుల అంజి గౌడ్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... గౌడ సంఘం పై గ్రామ అభివృద్ధి కమిటీ చేస్తున్న ఆగడాలు.. తదితర సమస్యల పైన పోరాటాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, ముష్కం వెంకటేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ఆకుల సాయి గౌడ్, రవికిరణ్ గౌడ్, సత్య గౌడ్, దత్తాత్రేయ గౌడ్ తో పాటు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వత్ర పూజలు



**తెలంగాణ సేన నవంబర్ 05 ( బాసర (ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా:- బాసర కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాన్ని టి యు డబ్ల్యూ జే బాసర మండల అధ్యక్షులు దంపతులు పాల్గొని స్వామివారి తో పాటు అమ్మవారిని దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం కష్టపడే ప్రింట్ మరియు కుటుంబ సభ్యులకు ఏలాంటి ఆటంకాలు కలగకుండా ధన ప్రాప్తిరస్తు కుటుంబ విద్య ప్రాప్తిరస్తు ఆయురారోగ్యంగా ఉండాలని అమ్మవారిని మనసారా వేడుకున్నారు.

## యువత దైవభక్తి కలిగి ఉండాలి

### - మాజీ ఎంపీటీసీ తాళ్ల ఆంజనేయులు గౌడ్



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో బుధవారం ఎస్సీ వాడలో ఎల్లమ్మ ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న బోనాల మహోత్సవానికి, మాజీ ఎంపీటీసీ తాళ్ల ఆంజనేయులు గౌడ్ ఆలయ కమిటీ తరఫున కండువాలను అందజేశారు, ఈ సందర్భంగా తాళ్ల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ యువత దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్యాలు సురేందర్ శంకర్ యాదగిరి విజయ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) నూతన అధ్యక్షుడిగా గడపాలే శ్రీధర్



**ముధోల్:నవంబర్ 05:తెలంగాణ సేన న్యూస్ : నిర్మల్ జిల్లా** :- ముధోల్ నియోజకవర్గానికి చెందిన గడపాలే శ్రీధర్ బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) నూతన అధ్యక్షులుగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్య అంశాలను ప్రస్తావించారు. గడపాలే శ్రీధర్ మాట్లాడుతూ, ఈ బాధ్యత నాపై పెట్టిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు. ముధోల్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే కర్తవ్యాన్ని నేను మరింత బలోపేతం చేస్తాను. డా. బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే చూపిన మార్గంలో సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, ఆత్మగౌరవం కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని అన్నారు. అలాగే ఆయన చెప్పారు. పార్టీ విస్తరణ, గ్రామస్థాయిలో బూత్ కమిటీల బలోపేతం, యువతకు రాజకీయ అవకాశాలు, మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక దృష్టి పెట్టబడుతుంది. ఇక్కడి ప్రజల అభివృద్ధి కోసం పార్టీ విధానాలను ఇంటింటికీ తీసుకెళ్లే కార్యక్రమాలు చేపడతాం.అని తెలిపారు. నియోజకవర్గంలోని పేద, వెనుకబడిన వర్గాల స్వరాన్ని బలంగా ప్రతినిధ్యం వహిస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని గడపాలే శ్రీధర్ హామీ ఇచ్చారు.

## బాసరలో కార్తీక పౌర్ణమి ఉత్సవాల అంగరంగ వైభవం

### ఆధ్యాత్మిక శోభతో మెరిసిన గోదావరి తీరాలు





**బాసర:నవంబర్ 05:తెలంగాణ సేన న్యూస్. :** కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర గోదావరి తీర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కాంతిమంతంగా మారింది. వేలాదిమంది భక్తులు తెల్లవారుజాము నుంచే గోదావరిలో స్నానం చేసి, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి నిర్వహించిన గంగా హారతి, జ్వాలాతోరణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు, వైదిక బృందం వేదమంత్రాలతో గోదావరి తీరాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు ఉత్సవాలలో పాల్గొని గంగా హారతికి హాజరయ్యారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. గోదావరి తీరమంతా దీపాల కాంతులతో నిండిపోగా, భక్తుల భజనలు, హారతుల నినాదాలతో బాసర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, %యూ్రా%లు అవినాష్ కుమార్, రాజేష్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ విఠలారుక్మాయి జాతర

### అక్కట్టుకున్న కుస్తీ పోటీలు.





**తానూర్:నవంబర్ 05:తెలంగాణ సేన న్యూస్. :** నిర్మల్ జిల్లా తానుర్ మండల కేంద్రంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న కార్తిక మాస పర్వదిన శుభ సందర్భంగా కొనసాగుతున్న ఉత్సహాలు బుధవారం ఘనంగా, అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆలయ, గ్రామ కమిటీ అధ్వర్యంలో స్థానిక, జెడ్.పీ.ఎస్.ఎస్ స్కూల్ గ్రౌండ్ లో మల్లయోధుల కుస్తీ పోటీలు హెూరాహెూరీ పోరులో నిర్వహించారు,ఈ కుస్తిపోటిల్లో మొదటి బహుమతి రాజు పటేల్ నాందేడ్ రెండో బహుమతి హనుమంతరావు అందుకున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, మల్లయోదులు పాల్గొన్నారు, మంగళవారం కార్తిక మాసం పురస్కరించుకొని రాత్రి రథోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు,పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు,ఈ కుస్తిపోటిల్లో ప్రథమ బహుమతిగా రూ, 11,111 రూపాయలతో పాటు వెండి కడియం, ద్వితీయ బహుమతిగా 8851, రూపాయాలు ఆలయ కమిటీ సభ్యులు మల్లయోదులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పంగి పండరి, ఉపాధ్యక్షుడు ధర్మోడ్ రాములు, మాజీ సర్పంచ్లు తాడేవార్ విఠ్ఠల్ ,జాదవ్ మాధవ్ రావ్ పటేల్,ఆలయ కమిటీ కార్యదర్శి గోవింద్ పటేల్, సోసైటీ డైరెక్టర్ హెచ్.పుండ్లిక్, గ్రామ పెద్దలు శివాజీ రావు పటేల్, మాజీ ఉప సర్పంచ్ షాన్వాజ్ ఖాన్, నాయుమ్, గంగాధర్, హెచ్ విట్టల్, సోంనాథ్,సుభాష్ గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గురునానక్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నవంబర్ 5 (తెలంగాణ సేన) :** గురు నానక్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ లో గురు నానక్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని గురు నానక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సర్వ మత సౌహార్దం, సేవాభావం, సమానత్వం వంటి విలువలను బోధించిన శ్రీ గురు నానక్ దేవ్ జీ ఉపదేశాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని,గురు నానక్ జీ బోధనలు సమాజం అభివృద్ధికి మార్గదర్శకాలు అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# వేములవాడ రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష రూపాయల విరాళం



**వేములవాడ, నవంబర్ 5 (తెలంగాణ సేన)** :హైదరాబాద్ వాస్తవ్యులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కోశాధికారి శ్రీ ముత్యాల సత్యనారాయణ గౌడ్ , మాలతి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు స్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీ సంజీవ్ కుమార్ కి ఈ విరాళాన్ని అందజేశారు. వారి వెంట సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుకు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయం.

## - నిత్య జనగణమన రూపకర్త పింగళి ప్రశాంత్ రెడ్డి.



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 05** ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ నగరంలో ఏసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు జమ్మికుంట మండలం అంబాల ప్రభాకర్ (ప్రభు) కు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం అభినందనీయం ఈ సందర్భంగా వారిని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిత్య జనగణమన రూపకర్త, ఖాజిపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పింగళి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈయన సొంత లాభం కొంత మానుకొని, పొరుగు వారికి సహాయ పడవోయ్ అన్న విధానంగా ఎప్పుడూ నవ్వుతూ తనకు ఏ కష్టం వచ్చిన ఇబ్బందులు కనిపించకుండా ఉంటూ ఎప్పుడైన, ఎవరికైనా అవసరం, ఆపద వచ్చిందంటే తానున్నానంటూ ఉడతా భక్తిగా ఏదో రకమైన సహాయం చేస్తూ పోతూనే ఉంటాడు, సమాజంలో ప్రతి సమస్య తన దృష్టికి వస్తే తన వంతు ప్రయత్నం చేస్తూ,నాకు తెలిసి దశాబ్ద కాలంగా నిస్వార్థంగా సమాజ సేవ చేస్తూన్న ఆయన్ని గమనించాలని, హీ ఇస్ కైండ్ హార్టెడ్ పర్సన్.ఇస్ బ్రాడ్ మైండెడ్,ఐ పౌండ్ ఆఫ్ యు అంటూ అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు యం. డి నసీరుద్దీన్, అన్వర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో వేములవాడ కాంగ్రెస్ నాయకులు

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రచారం





**నవంబర్ 5 (తెలంగాణ సేన) :** జూబ్లీహిల్స్: వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ?వేములవాడ టౌన్ ప్రెసిడెంట్ చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తో పాటు, పులి రాంబాబు గౌడ్, సయ్యద్ సాబీర్, మర్రిపల్లి రాజు, తోటరాజు, గెంట్యాల ప్రకాష్ పల్లపు రాజేందర్, దూరం భూమేష్ గౌడ్, మారంపల్లి రాజయ్య, అతార్ రెహమాన్, కొండ శేఖర్, గుడిసె కరుణాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి లక్ష్మీనరసింహస్వామి జాతరలో చల్మెడ



**రుద్రంగి,నవంబర్ 5 (తెలంగాణ సేన) :** రుద్రంగి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్, సీనియర్ నాయకులు మాడిశెట్టి ఆనందం, జలగం కిషన్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, మంచే రాజేశం, చెప్యాల గణేష్, కంటే రెడ్డి, ప్రశాంత్, గంగారెడ్డి, నర్సయ్య, నర్సింగ్, మణిదీప్, కొండయ్య, చంద్రయ్య, దేవేందర్, గంగారెడ్డి,నర్సయ్య తదితరులు ఉన్నారు.

# కోర్టులు ఆదేశించినా సరే,పాత రిజర్వేషన్లతో ఎన్నికలు పెట్టవద్దు

## కోర్టులతో న్యాయ పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించి ఎన్నికలు జరపాలి

## బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్



**వేములవాడ, నవంబర్ 5 (తెలంగాణ సేన) :** కోర్టుల ఆదేశాలతో పార్టీపర రిజర్వేషన్ల ఆలోచన వద్దు కోర్టులతో న్యాయ పోరాటం చేసి చట్టబద్ధంగా, రిజర్వేషన్లు సాధించాలి. మంత్రి వర్గంలో,నామినేటెడ్ భర్తీలో, రాజకీయంగా,విద్య, ఉద్యోగాల్లో, ప్రమోషన్లలో,బడ్జెట్లో బీసీలకు రావాల్సిన వాటా - కోటా కేటాయించాలి. బీసీ రిజర్వేషన్ల సాధనకై, రాష్ట్ర జేఏసీ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించిన విధంగా,ఉద్యమించాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి. ఇట్టి సమావేశంలో పొలాస నరేందర్ మాట్లాడుతూ,స్థానిక ఎన్నికలు జరపాలని,ఎన్నికలు ఎప్పుడు జరుపుతారని,రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు కోరుతూ,ఈ నెల 24 న మళ్లీ కేసు విచారణ ఉన్నదనీ హైకోర్టు ప్రకటించడం జరిగిందని,హైకోర్టు నిర్ణయం మేరకు పాత బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాల్సి ఉంటుందని,లేదా ప్రభుత్వ గత ఆలోచన ప్రకారం పార్టీ పర రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరిపించాల్సి ఉంటుందని నరేందర్ అన్నారు. హైకోర్టు నిర్ణయం ప్రకారం కాకుండా,పాత రిజర్వేషన్లతో కాకుండా,పార్టీ పర రిజర్వేషన్లతో కాకుండా,42 శాతం కొత్త రిజర్వేషన్లతో, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, రాజ్యాంగ బద్ధంగా స్థానిక ఎన్నికలు జరపాలని,అప్పటి వరకు కోర్టులతో న్యాయపోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించి ఎన్నికలు జరుపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే బీసీ రిజర్వేషన్ల సాధనకై,రాష్ట్ర జేఏసీ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించడం జరిగిందని,ప్రకటించిన విధంగా,గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉద్యమాలను చేపట్టాలని బీసీ సంఘాలకు నరేందర్ విజ్ఞప్తి చేసి,ఉద్యమం కార్యక్ర మాలకు సంబంధించిన వివరాలను తెలియ జేశారు.జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర క్యాబినెట్లో,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో,రాజకీయంగా, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో,బడ్జెట్లో బీసీలకు వాట - కోటా కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు పిన్నింటి హన్మాండ్లు,ఉయ్యాల భూమయ్య గౌడ్, బిల్ల కృష్ణ,బుర్ర శేష గౌడ్, కే.కృష్ణ, రవి కుమార్, వి.దేవయ్య, కైరి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఆలయానికి పోటెత్తిన భక్తులు





**తెలంగాణ సేన నవంబర్ 05 ( బాసర ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :-బాసర పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుండి తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్,మహారాష్ట్రల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదమం్ర తోచ్చరణలతో సరస్వతి అమ్మవారికి అభిషేకం,అర్చన, మహా హారతి, గణపతి పూజ, సరస్వతి మంత్రపుష్పం, సరస్వతి పారాయణం పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసి అమ్మవారి చెంత భక్తులు కార్తిక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఆలయ అర్చకుల చేత అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు చేయించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో అంజనాదేవి, పోలీసులు తగు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పడుతుందన్నారు.

# కొండగట్టు 34వ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న హుజురాబాద్ భక్తులు

## గిరి ప్రదక్షిణ ఉదయం 7 గంటల ప్రాంతంలో ప్రారంభం

## చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకులు సురేశ్ ఆత్మరామ్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ ప్రారంభం










**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 05 :** మల్యాల మండలం ముత్యంపేటలో ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు 34 వ గిరి ప్రదక్షిణ బుధవారం రోజున చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ గిరి ప్రదక్షిణలో హుజురాబాద్ మండలానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఈ గిరి ప్రదక్షిణ పవిత్రమైన ఆంజనేయ స్వామి సన్నిధిలో జరుగుతుంది, భక్తులకు లోతైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది అని, పుణ్య క్షేత్రంలో ప్రదక్షిణ చేయడం వల్ల పాపాలు తొలగిపోతాయని అని,గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ద్వారా కోరికలు నెరవేరుతాయని అని,అన్ని బాధలు,సర్వగ్రహ,శని పీడలు తొలగుతాయని.గిరిప్రదక్షిణ చేసినవారికి భూప్రదక్షణ చేసిన పుణ్యము లభిస్తుంది అని.సకల కార్యాలు సిద్ధిస్తాయి అని ఆయు, ఆరోగ్యాలు లభిస్తాయని అని అన్నారు.

# ఎల్ఓసి చెక్కు ను అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి



**తెలంగాణసేన, నల్గొండ :** నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలో ని ఆకారం గ్రామానికి చెందిన గద్దపాటి రోహిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో వారు బాధితురాలికి రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేశారు. బుధవారం ఆకారం గ్రామంలో బాధితురాలు తండ్రి గద్దపాటి అరవింద్ కు 2 లక్షల రూపాయల ఎల్ వో సి ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వలిశెట్టి ఇందిరా సైదులు,మరియు ఆకారం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇంద్రకంటి యాదయ్య,గోదాసు మల్లయ్య,గద్దల పిచ్చయ్య, అయిత గోని లక్ష్మయ్య,గద్దల ముత్తయ్య,అయితగోని పిచ్చయ్య,పొడిచేటి ఎల్లయ్య,బండారి వెంకన్న,జింక సైదులు,అయిత గోని సతీష్,పెద్ది శ్రీను,తోటకూరి సతీష్, నాగరాజు, అయిత గోని శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..






**తెలంగాణ సేన నవంబర్ 05 ( బాసర ప్రతినిధి)** : నిర్మల్ జిల్లా :-బాసర మండల కేంద్రమైన బాసర లో వివిధ గోదావరి నది. రైల్వే స్టేషన్. బస్టాండ్. వార్డుల్లో పారిశు ద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. రోడ్ల నుండి చెత్తాచెదరం ప్లాస్టిక్ కవర్ మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే వనులు చేపడుతున్నారు. అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు. గ్రామపంచాయతీ ఈవో ప్రసాద్ గౌడ్. మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండి లోనే వేయాలని సూచించారు. ప్రజల సహకారంతో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతోనే తెలంగాణ భవిష్యత్తు నిర్ణయం..

## -మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి





**తెలంగాణ సేన న్యూస్:** జూబ్లీహిల్స్ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి ౨ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన ఆయన, “కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునితమ్మ ను గెలిపించండి” అని పిలుపునిచ్చారు.“ఇది ఒక్క జూబ్లీహిల్స్ ఎన్నిక కాదు, యావత్ తెలంగాణ ఎన్నిక. నేడు తెలంగాణ సమాజం మొత్తం జూబ్లీహిల్స్ వైపు చూస్తోంది. మీరిచ్చే తీర్పు కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి” అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తూర్పు గూడెం రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన :** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం లోని అతి ప్రాచీన దేవాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న కాచారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి రేణుక బసవ లింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ అందరికి కార్తీక పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు తూర్పు గూడెం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఎంతో మహిమాన్వితము గలదని కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు

# బాల్యవివాహాల అరికట్టడం మనందరి బాధ్యత

## సీనియర్ జర్నలిస్ట్ జంపాల చక్రధర్




**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన నవంబర్ 5 :** మహబుబాబాద్ జిల్లా కురవి మడల కేంద్రంలో కందికోడ జాతరలో బాల్య వివాహాల పైనా (షేర్ ఎన్జీవో) జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ అధ్వర్యంలో అవగాహన కలిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జంపాల చక్రధర్ ,మాట్లాడుతూ బాల్య వివాహాలు,చట్ట రిత్యా నేరమని ఎవరైనా బాల్య వివాహాలు బాల కార్మికులు ఉంటే1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని పిల్లల విషయంలో చట్టాలు ఎవరి చుట్టాలు కావని ఎక్కడైనా బాల్య వివాహాలు బాల కార్మికులు ఉంటే జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ (షేర్ ఎన్జీవో) కు సమాచారం ఇవ్వాలని మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమంలో మహబుబాద్ జిల్లా కోఆర్డినేటర్ వసుంధర కమ్యూనిటీ మొబిలైజర్ సిహెచ్ సోమన్న ,రమేష్ ,ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 06 - 11 - 2025

# విజయవాడ-మచిలీపట్నం హైవేపై ఎలివేటెడ్ కారిడార్ సాధ్యమయ్యేనా?

**ఎన్‌హెచ్‌పై ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు**

**కలెక్టరేట్‌లో భాగస్వాముల సమావేశం నేడు!**



విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై బెంజ్ సర్కిల్ నుంచి ఈడ్పుగల్లు వరకు దాదాపు 12 కిలో మీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయించేందుకు ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు నడుం కట్టారు. దీంతో పాటు రహదారుల నిర్మాణం నేపథ్యంలో అవసరమైన అదనపు సౌకర్యాలపై సమాలోచన చేయనున్నారు. రెండు జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో విజయవాడ కలక్టరేట్‌లో భాగస్వాముల (స్టేక్ హోల్డర్స్) సమావేశం బుధవారం నిర్వహించ నున్నారు. ఈ రహదారి గురించి కన్సల్టెన్సీ రూపొందించిన డీపీఆర్‌ను బుధవారం ప్రజా ప్రతినిధులతో పాటు అన్నిశాఖల అధికారుల ముందు ఉంచనున్నారు. దీని పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత అవసరాలను సదరు కన్సల్టెన్సీ దృష్టికి తీసుకెళ్తారు. సమావేశంలో విజయవాడ, మచిలీపట్నం ఎంపీలు, విజయవాడ తూర్పు, పెనమలూరు, పామర్రు, మచిలీపట్నం ఎమ్మెల్యేలు పాల్గొంటారు. టాన్స్‌కో, తాగునీటి సరఫరా ఇలా జిల్లాలో రహదారులకు అనుబంధంగా ఉన్న అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. అనుమతులు వస్తే పట్టాలెక్కనున్న పనులు: విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మొత్తం 64 కిలోమీటర్ల మేర రహదారి ఉంది. ఇందులో ఎన్టీఆర్ జిల్లాలో 2 కి.మీ, కృష్ణాలో 62 కిలోమీటర్లు విస్తరించనున్నారు. ఇందులో బెంజ్ సర్కిల్ నుంచి కానూరు వరకు అయితే ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ పరిధిలో ఆరు వరుసల విస్తరించేందుకు అవకాశం లేదు. సేకరించేందుకు ఆ ప్రాంతంలో భూముల విలువ ఎక్కువగా ఉంది. రెండు సమస్యలకు చక్కని పరిష్కారంగా బెంజ్ సర్కిల్ నుంచి ఈడ్పుగల్లు వరకు దాదాపు 12 కిలోమీటర్ల మేర ఒకే ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైవంతెన) ఏర్పాటు చేయాలని కూటమి ప్రజా ప్రతినిధులు భావిస్తున్నారు. ప్రస్తుతం కన్సల్టెన్సీ తయారు చేసిన డీపీఆర్‌లో దీని గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. ఈ ప్రతిపాదనలను భాగస్వాముల సమావేశంలో కన్సల్టెన్సీ ముందు ఉంచనున్నారు. దీంతో పాటు ఆ రహదారి పరిధిలోని చాలా కూడళ్లలో ఫ్లై ఓవర్ల కోసం ఎటువంటి ప్రతిపాదనలు పెట్టలేదు. మొత్తం 13 రహదారులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పెడతారని సమాచారం. ఇంకా ప్రజల అవసరాల మేరకు మరికొన్ని ప్రతిపాదనలు ఉంటాయి. ఈ ప్రతి పాదనల సాధ్యాసాధ్యాలు, సమస్యలు, మెట్రో, ఓఆర్ఆర్ నిర్మాణం నేపథ్యంలో వచ్చే ప్రతిబంధకాలపై చర్చించనున్నారు. వచ్చిన ప్రతిపా దనలను ఎన్‌హెచ్ఏఐ అధికారులు కేంద్ర కార్యాలయానికి పంపిస్తారు. అక్కడ అనుమతులు వస్తే సదరు పనులు పట్టాలెక్కుతాయి. మరోవైపు విజయ వాడ-మచిలీపట్నం నేషనల్ హైవే విస్తరణ విషయంలో అధికారులు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. పలు కీలక కూడళ్ల వద్ద ఫ్లైవంతెనలు లేకుండానే నేషనల్ హైవే విస్తరించేలా డీపీఆర్ సిద్ధం చేస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. విజయవాడ-మచిలీపట్నం మధ్య ప్రస్తుతమున్న రహదారి విస్తరణకు కేంద్రం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అందుకు రూ.1,200 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఇందులో విజయవాడలో కానూరు సమీపంలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి దావులూరు దగ్గరలోని ఔటర్ రింగ్‌రోడ్డు వరకు 14 కిలోమీటర్లు ఇప్పుడున్న నాలుగు వరుసలకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించనున్నారు. ఇంక ఔటర్ రింగ్ రోడ్ నుంచి మచిలీపట్నం వరకు 44 కిలోమీటర్లు రహదారిని ఇప్పుడున్న నాలుగు వరుసల స్థానంలో ఆరు లైన్లగా విస్తరిస్తారు. దీనికి డీపీఆర్ సిద్ధం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**శివాలయాలకు పోటెత్తిన భక్తులు**

**రాష్ట్రంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు**

**తెల్లవారుజాము నుంచే శివాలయాలకు పోటెత్తిన భక్తులు**

**నదీ తీరాల్లో పుణ్యస్నానాలు ఆచరించి దీపాలను వదులుతున్న భక్తులు**



కార్తిక పౌర్ణమి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో శివనామస్మరణతో ఆలయాలు మారుమోగుతున్నాయి. పలువులు భద్రాచలం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

**శివాలయాలకు పోటెత్తిన భక్త జనం :** కార్తిక మాసం అత్యంత పవిత్రమైన పౌర్ణమి పర్వదినాన్ని భక్తులు పురస్కరించుకుంటున్నారు. హైదరాబాద్?లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శివాలయాలన్నీ భక్త జన సందోహంతో కిటకిటలాడాయ. ఉదయం తెల్లవారుజామున నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మారుమోగుతున్నాయి.

కార్తిక పౌర్ణమి రోజున శివాలయాల్లో దీపం వెలిగించడం వల్ల పుణ్యం వస్తుందని భక్తులకు ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు వెళ్లి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా మహిళలు ఆలయ పరిసరాల్లో కార్తిక దీపాలను వెలిగించి, 365 వత్తులతో కూడిన దీపాలను సమర్పించారు.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు :** శేరిలింగంపల్లి, మదాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లోని ప్రధాన శివాలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ కమిటీలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా భక్తులందరికీ సకాలంలో దర్శనం లభించేలా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు, భక్తులు వెలిగించిన దీపాల కాంతులతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది.

**కీసరగుట్టలో కార్తిక పౌర్ణమి వేడుకలు :** సుప్రసిద్ధ శైవ క్షేత్రం కీసరగుట్టలో భక్తుల సందడి నెలకొంది. శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. దర్శన అనంతరం భక్తులు ఆలయానికి ఎదురుగా ఉన్న శివ లింగాలకు పంచామృత అభిషేకాలు చేశారు. అలాగే ఆలయ పరిసరాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.

**యాదగిరిగుట్టలో కార్తిక శోభ :** మరోవైపు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో కార్తిక పౌర్ణమి సందడి నెలకొంది. ఆలయంలోని వ్రత మండపంలో భక్తులు సత్యదేవుడికి పూజలు నిర్వహించారు. కార్తిక దీపారాధన మండపంలో దీపాలు వెలిగించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని ఆలయ మాఢ వీధులు కార్తిక పూజలు నిర్వహించే భక్తులతో సందడిగా మారాయి. కార్తీక పూజలు జరిపించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సత్యనారాయణస్వామి వ్రతాలు, బిల్వార్చన, నిజాభిషేకం, కార్తిక దీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో శివాలయం, వ్రత మండపాలు, కార్తిక దీపా రాధన ప్రదేశాలు భక్తులతో కిటకిటలాడాయి.

**కార్తిక పౌర్ణమి జాగ్రత్తలు తప్పనిసరి :** కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఇటీవల ఆలయాల్లో తొక్కిలలాటల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలి. ఆలయాల్లో తొక్కిసలాట జరగకుండా ఆలయ కమిటీలు, నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి. పురుషులు, మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. ప్రతీ లైన్?లో అత్యవసర ఎమర్జెన్సీ ఎగ్జిట్? ఉండేలా చూసుకోవాలి. బారికేడ్లు వినియోగించాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్? రూమ్? నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అత్యవసర సేవల సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉంచుకోవాలి.

# రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన

**ముందు ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని కిషన్ రెడ్డి డిమాండ్**

**కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య**

**తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు**

**కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ముదిరిన మాటల యుద్ధం**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా కాళేశ్వరం కేసుపై విచారణ జరిపిస్తామని మేం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. ముందు మీరు ఇచ్చిన హామీల గురించి మాట్లాడండి. ఆ తర్వాత మిగతా విషయాలు చర్చిద్దాం" అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులను సీబీఐ అరెస్ట్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీలోగా వారిద్దరినీ సీబీఐతో అరెస్ట్ చేయించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# హైదరాబాద్ లో విషాదం

**డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ యువకుడు పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య**

**మల్కాజ్‌గిరిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి ఆత్మహత్య**

**కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన**

**పోలీసుల ప్రవర్తనతోనే మనస్తాపం చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ**



హైదరాబాద్ మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఓ వ్యక్తి, పోలీసులు వ్యవహరించిన తీరుతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీస్ స్టేషన్ ఎదుటే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే, దమ్మాయిగూడకు చెందిన సింగిరెడ్డి మీన్ రెడ్డి (32) అనే వ్యక్తిని మల్కాజ్‌గిరి పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నారు. అతనికి నిర్వహించిన పరీక్షల్లో బ్రీత్ ఎనలైజర్ రీడింగ్ 120గా నమోదైంది. అయితే, పోలీసులు వ్యవహరించిన తీరుతో మీన్ రెడ్డి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో, అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎదుటకు చేరుకున్న మీన్ రెడ్డి, తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన స్థానికులు, పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ ఘటనపై మీన్ రెడ్డి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల ప్రవర్తన కారణంగానే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# జగిత్యాల జిల్లాలో వింత ఘటన

**ఒకే వ్యక్తిని నెలలో 7 సార్లు కాటేసిన పాము!**

**జగిత్యాల జిల్లాలో వింత ఘటన**

**నెల రోజుల వ్యవధిలో యువకుడిని ఏడుసార్లు కాటేసిన పాము**

**గొల్లపల్లి మండలం బొంకూరు గ్రామవాసిగా గుర్తింపు**

**ఆసుపత్రి నుంచి రాగానే మళ్లీ కాటు వేస్తున్న సర్పం**

**పాము పగబట్టిందంటూ గ్రామస్థుల్లో జోరుగా చర్చ**

**తీవ్ర భయాందోళనలో బాధితుడి కుటుంబ సభ్యులు**



జగిత్యాల జిల్లాలో ఓ వింత ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. సినిమాల్లో చూపించినట్టు పాములు పగబడతాయనే నమ్మకాన్ని నిజం చేసేలాంటి ఈ ఉదంతం గొల్లపల్లి మండలం, బొంకూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఓ యువకుడిని నెల రోజుల వ్యవధిలో ఒక పాము ఏకంగా ఏడుసార్లు కాటు వేయడం గ్రామస్థులను ఆశ్చర్యానికి, భయానికి గురిచేస్తోంది. వివరాల్లోకి వెళితే, బొంకూరు గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు వృత్తిరీత్యా డ్రైవర్. గత నెలలో అతడిని ఓ పాము కాటేసింది. వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అయితే ఇంటికి వచ్చిన కొద్ది రోజులకే మళ్లీ పాముకాటుకు గురయ్యాడు. ఇలా ఒకసారి కాదు, రెండుసార్లు కాదు.. నెల రోజుల వ్యవధిలో ఏడుసార్లు పాము అతడిని కాటు వేసింది. ప్రతిసారి ఆసుపత్రి నుంచి ఇంటికి రాగానే పాము కాటు వేస్తుండటంతో ఆ యువకుడితో పాటు కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పాము పగబట్టి తమ కుమారుడిని వెంటాడుతోందని, ఎక్కడి నుంచి వచ్చి కాటు వేస్తుందో కూడా తెలియడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూలు సమయాల్లో ఇంటి పరిసరాల్లో ఎక్కడా పాము కనిపించకపోవడం వారి భయాన్ని మరింత పెంచుతోంది. ఈ వింత ఘటన గురించి గ్రామంలో తెలియడంతో స్థానికులు కూడా ఆశ్చర్యపోతున్నారు. పాము పగబట్టిందేమోనని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం బాధితుడు చికిత్స పొందుతున్నాడు. అయితే, ఎక్కడి నుంచి వచ్చి ఆ పాము కాటు వేస్తుందో తెలియక ఆ కుటుంబం బిక్కుబిక్కుమంటూ గడుపుతోంది. ఈ ఘటన గ్రామీణ ప్రాంతాల్లో పాముకాటు నివారణ చర్యల ఆవశ్యకతను మరోసారి గుర్తుచేస్తోంది.

# జగన్ పర్యటనలో పోలీసులతో వాగ్వాదం

**వైసీపీ నేతలపై కేసు నమోదు**

**పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పై కేసు నమోదు**

**జగన్ పర్యటనలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఆరోపణ**

**హైవేపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పోలీసులతో వాగ్వాదం**




పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కైలే అనిల్ కుమార్‌తో పాటు మరికొందరు వైసీపీ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించి, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై కృష్ణా జిల్లా పమిడిముక్కల పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. కేసు వివరాల్లోకి వెళితే, నిన్న జగన్ పర్యటనలో భాగంగా పమిడిముక్కల మండలం గోపువానిపాలెం వద్ద జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని సీఐ చిట్టిబాబు వైకాపా నేతలను కోరారు. అయితే, ఆ సమయంలో కైలే అనిల్ కుమార్, ఇతర నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తమ ఇష్టప్రకారం చేస్తామంటూ పోలీసుల సూచనలను తోసిపుచ్చినట్టు ఆరోపణ. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించారనే అభియోగంపై మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ సహా పలువురిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన డ్రోన్ విజువల్స్‌ను పరిశీలిస్తున్నామని, వాటి ఆధారంగా వాగ్వాదానికి దిగిన మిగతా వారిని కూడా గుర్తించి కేసులు నమోదు చేస్తామని సీఐ చిట్టిబాబు స్పష్టం చేశారు.

# సీఐ వేధింపులకు కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

**కొత్తగూడెం ఎక్సైజ్ సీఐపై బాధితురాలి కుటుంబం ఆరోపణలు**

**ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన బాధితురాలి కుటుంబం**

**మద్దతు తెలిపిన మిగతా కానిస్టేబుళ్లు, ఎస్ఐ**



కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ వేధింపులు తట్టుకోలేక ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం చేయడం సంచలనం సృష్టించింది. అయితే, కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. సీఐ వేధింపులే తన ఆత్మహత్యాయత్నానికి కారణమని, కుటుంబ సభ్యులతో కలిసి ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగింది. ఈ ఆందోళనకు సదరు ఎక్సైజ్ స్టేషన్ లోని మిగతా కానిస్టేబుళ్లతో పాటు ఎస్ఐ కూడా మద్దతు తెలపడం గమనార్హం. ఈ సీఐ వేధిస్తున్నారంటూ గతంలో ఓ ఎస్ఐ కూడా ఇదేవిధంగా ఆత్మహత్యాయత్నం చేశారని స్టేషన్ సిబ్బంది చెబుతున్నారు. అయితే, కానిస్టేబుల్ ఆరోపణలను మహిళా సీఐ తోసిపుచ్చారు. కానిస్టేబుల్ ఆందోళనంతా ఓ డ్రామా అని కొట్టిపారేశారు. తనపై తిరగబడిన వారందరి పేర్లు రాసి తాను ఆత్మహత్య చేసుకుంటానని సీఐ బెదిరింపులకు దిగారు. కాగా, బాధిత మహిళా కానిస్టేబుల్ తో పాటు మిగతా సిబ్బంది అంతా కలిసి వెళ్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు సీఐపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. స్టేషన్ సిబ్బంది మధ్య గొడవలు పెట్టి సీఐ వేధింపులకు పాల్పడుతోందని, సీఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ ఫిర్యాదుపై దర్యాప్తు జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలిపారు.

# కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

## తెలంగాణకు చెందిన నలుగురి దుర్మరణం



కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన నలుగురు వ్యక్తులు మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కర్ణాటకలోని హల్లిఖేడ్ వద్ద బుధవారం ఓ వ్యాను, కారు బలంగా ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. మృతులంతా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40) మరికొందరితో కలిసి కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గాణగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లారు. దైవ దర్శనం ముగించుకుని కారులో తిరిగి స్వగ్రామానికి పయనమయ్యారు. ఈ క్రమంలో హల్లిఖేడ్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న వ్యాను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాద తీవ్రతకు నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, కారులోని మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఒకే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు యాత్రకు వెళ్లి మృత్యువాత పడటంతో జగన్నాథ్‌పూర్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 'పింక్ సాల్ట్' ఆరోగ్యానికి మంచిదేనా

### నిపుణులు ఏమంటున్నారంటే!

### మీరు ఉప్పు వాడకం తగ్గించాలని అనుకుంటున్నారా

### ఈ పింక్ సాల్ట్ వాడితే అనేక ఆరోగ్య ప్రయోజనాలట!



'ఉప్పు ఎంత తగ్గిస్తే అంత మంచిది, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి' అని డాక్టర్లు, పోషక నిపుణులు పదే పదే చెబుతుంటారు. అందుకే, సాల్ట్ తగ్గించుకుని తినడంతో పాటు, తక్కువ హాని కలిగించే వాటిని వెతికి మరీ కొంటున్నారు చాలా మంది. ఇందులో భాగంగా ఈ మధ్య మార్కెట్లో ఎక్కువగా కనిపిస్తున్నదే ' హిమాలయన్ పింక్ సాల్ట్'. ఈ ఉప్పును వాడడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పింక్ సాల్ట్ వల్ల కలిగే హెల్త్ బెనిఫిట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

హిమాలయన్ పింక్ సాల్ట్‌ను మార్కెట్‌లో రాక్‌సాల్ట్‌గా, పింక్ సాల్ట్‌గా, లైట్ సాల్ట్‌గా లేదా తక్కువ సోడియం సాల్ట్‌గా అమ్ముతుంటారు. ఇది ఆరోగ్యానికి మంచిదని ఆయుర్వేదంలోనూ, సాధారణంగానూ భావిస్తుంటారు. అయితే నార్మల్ ఉప్పుతో పోలిస్తే రాక్ సాల్ట్ అనేది తక్కువ ప్రాసెస్ చేస్తారని నిపుణులు పేర్కొన్నారు. ఇందులో ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయని, ఇవి శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి ప్రేగులను శుభ్రపరచడంతో పాటు గట్ హెల్త్‌ను మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**ఖనిజాలు అధికంగా ఉండటం :** పింక్ సాల్ట్‌లో శరీరానికి అవసరమైన ట్రేస్ మినరల్స్‌తో పాటు కాల్షియం, మెగ్నీషియం, ఐరన్?, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయని అధ్యయనంలో పేర్కొంది. ఈ ఖనిజాలు నరాల పనితీరు, కండరాల సంకోచాలు, శరీర ద్రవ సమతుల్యత వంటి ముఖ్యమైన శరీర విధులకు మద్దతు ఇస్తాయంటున్నారు.

**జీర్ణక్రియకు సహాయం :** ఆయుర్వేదం ప్రకారం, రాక్ సాల్ట్ జీర్ణక్రియను మెరుగుపరచడం, కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం వంటి ఉదర సంబంధిత సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుందని అంటున్నారు. ఇది జీర్ణ ఎంజైమ్?ల ఉత్పత్తిని ప్రేరేపించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.

**ఎలక్ట్రోలైట్, హైడ్రేషన్ :** సాధారణ ఉప్పు శరీరాన్ని డీ హైడ్రేట్ చేస్తుందని, అదే పింక్ సాల్ట్ అయితే బాడీని తేమగా ఉంచుతూ ఎలక్ట్రోలైట్ల స్థాయులను బ్యాలెన్స్ చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పింక్ సాల్ట్ నీటి మిశ్రమాన్ని (సోలో వాటర్) తాగినప్పుడు కండరాల తిమ్మిరి తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది.

**తక్కువ సోడియం కంటెంట్ :** సాధారణ ఉప్పుతో పోలిస్తే పింక్ సాల్ట్‌లో సోడియం స్థాయిలు తక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. దీని వల్ల వంటలో ఒకే పరిమాణాన్ని కొలిచి వాడినప్పుడు, సాధారణ ఉప్పు కంటే తక్కువ సోడియం తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుకే, బీపీతో బాధపడుతున్న వారు, తక్కువ సోడియం తీసుకోవాలనుకునే వారికి ఇది మంచిదని సూచిస్తున్నారు.రాక్ సాల్ట్‌లో ఖనిజాలు ఉన్నప్పటికీ, అవి చాలా తక్కువ పరిమాణంలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కేవలం ఉప్పు ద్వారానే ఆ ఖనిజాల అవసరాలను తీర్చుకోవడానికి ప్రయత్నించడం మంచిది కాదని సూచిస్తున్నారు. ముఖ్యంగా రాక్ సాల్ట్‌ను వాడుతున్నట్లయితే, సాధారణ ఉప్పు ద్వారా లభించే అయోడిన్‌ను ఇతర ఆహార వనరుల నుంచి తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పు ఏదైనా సరే, ఆరోగ్యకరమైన జీవితం కోసం మితంగానే వాడటం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. రక్తపోటు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే, ఆహారంలో ఉప్పు మార్పుల గురించి వైద్యుల సలహా తీసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు.

## ఈ ఆకులు చిన్నగా ఉన్నా.. చేసే మేలు ఎంతో తెలుసా..? ఒకసారి మీరు తిని చూడండి..!



మనం తినే ఆహారంలో సరైన మార్పులు చేసుకుంటే ఆరోగ్యం బాగు చేసుకోవడం పెద్ద కష్టం కాదు. అలాంటి మార్గాల్లో మెంతి ఆకులు ఒకటి. ఇవి పూర్తిగా సహజంగా దొరుకుతాయి. మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవి అందిస్తాయి. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం. మన పెద్దలు.. ముఖ్యంగా పల్లెల్లో ఉండేవాళ్ళు మెంతి ఆకుల గొప్పదనాన్ని చాలా ముందుగానే గుర్తించారు. అయితే ఈ రోజుల్లో నగరాల్లో ఉంటున్న వాళ్ళు ఆరోగ్యకరమైన ఆహారం కావాలని అనుకుంటున్నా.. ఈ చిన్న ఆకుల్లో ఉన్న ఆరోగ్య రహస్యాలను మర్చిపోతున్నారు.

మెంతి ఆకులను పరోటాలు, కూరలు, పచ్చడి లాంటి వాటిలో వాడడం ద్వారా మనం వాటిని సులభంగా మన ఆహారంలో చేర్చుకోవచ్చు. ఈ ఆకుల్లో జీర్ణక్రియకు సహాయపడే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఫైబర్, ప్రొటీన్లు ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా జీర్ణక్రియలు సరిగా జరిగేలా చేస్తాయి.

మధుమేహం ఉన్నవారికి మెంతి ఆకులు చాలా మంచి చేస్తాయి. వీటిలో ఉండే సహజ పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి షుగర్ స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇవి శరీరంలోని అనవసరపు కొవ్వును తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడానికి తోడ్పడతాయి. దీని వల్ల గుండె సమస్యల నుంచి దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుంది.

మెంతులు ఆడవాళ్లకు ఎంతో మేలు చేస్తాయి. బిడ్డ పుట్టాక తల్లి పాలు ఎక్కువ రావడానికి ఇవి సహాయపడుతాయి. అలాగే అరుగుదల సమస్యలు, మలబద్ధకం, గ్యాస్ లాంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహజమైన మందులా పనిచేస్తుంది. మగవాళ్ళ విషయంలో చూస్తే మెంతులు శరీర శక్తిని పెంచడంలో..


సహజ హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో తోడ్పడతాయి. మనసు ఉల్లాసంగా ఉండడమే కాక.. శరీరం దృఢంగా మారడానికి కూడా ఇవి సహాయపడతాయి. మెంతులు రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. సరైన మోతాదులో రోజూ మెంతులను తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యాన్ని పూర్తిగా బాగు చేసుకోవచ్చు. మెంతి ఆకులను వాడడం ద్వారా మనం మన ఆరోగ్య ప్రయాణంలో సహజ మార్గాన్ని ఎంచుకున్నట్లే.

## వామ్మో..ఇంత చేదు మాకొద్దని పారిపోతున్నారా..? కాకరకాయ లాభాలు తెలిస్తే..









కూరగాయలన్నింటిలో కాకరకాయ అంటే చాలా మంది దూరం పెడుతుంటారు. అంత చేదు మాకొద్దు బాబోయ్ అంటూ పారిపోతుంటారు. కానీ, ఇందులోని చేదు ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలిస్తే మాత్రం ఇకపై తినకుండా ఉండలేరు. ఈ చేదు కూరగాయలో అనేక పోషకాలు నిండివున్నాయి. కాకరకాయలోని గుణాలు అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. చేదు కాకరకాయ తినటం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం...

షుగర్ కంట్రోల్ అవ్వాలనుకునే డయాబెటిస్ బాధితులకు కాకరకాయ వరం లాంటిది అంటున్నార ఆరోగ్య నిపుణులు. కాకరకాయలోని గుణాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాదు..కాకరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

కాకరకాయ కూరతో పాటుగా జ్యూస్‌లా కూడా తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దాంతో కాకరకాయ జ్యూస్ తీసుకోవటం వల్ల త్వరగా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఎక్కువ ఆహారం తీసుకోకుండా చేస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.

కాకరకాయలో విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. అలాగే, కాకరకాయ జ్యూస్‌లోని విటమిన్ ఎ, సి వంటి యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. మొటిమలను తగ్గించడంలో చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

తరచూ కాకరకాయ జ్యూస్ తీసుకోవటం వల్ల కాలేయాన్ని శుభ్రపరచడానికి, కాలేయ పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది శరీరంలోని విష వ్యర్థాలను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది.

కాకరకాయలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించే సమ్మేళనాలు ఉన్నాయి. ఇది ముఖ్యంగా రొమ్ము, ప్రోస్టేట్ పెద్దప్రేగు కాన్సర్ల నివారణలో సహాయపడుతుంది. కాకరకాయలో విటమిన్ ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడానికి కంటి సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది. ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది. దంతాలను బలంగా ఉంచుతుంది.

### చాక్లెట్ తినడం వల్ల ఎన్ని లాభాలో తెలిస్తే..

## ఎగిరి గంతేస్తారు..!



అయితే, మనం తినే సాధారణ చాక్లెట్స్ కంటే కూడా డార్క్ చాక్లెట్స్ చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ డార్క్ చాక్లెట్లలో చక్కెర తక్కువగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పలు పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఎప్పుడూ ఏదో ఒక చిరుతిండి తినాలని ఉన్న ఒక చిన్న చాక్లెట్ నోట్లో వేసుకోండి. ఇక అలాంటి పదార్థాల పైకి మనసు మళ్లదు. తద్వారా అధిక బరువు పెరగకుండా ఉంటారు. చాక్లెట్ అంటే ఇష్టపడని వారుండరు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ చాక్లెట్ తినేందుకు ఇష్టపడతారు. ముఖ్యంగా అమ్మాయిలైతే చెవి కోసుకుంటారు. చాక్లెట్స్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఎన్నో బ్రాండ్స్ చాక్లెట్‌లు మార్కెట్లో అమ్ముతుంటారు. అయితే, చాక్లెట్ తినడం వల్ల నోటికి రుచి మాత్రమే కాదు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. మానసిక ఒత్తిడిని తగ్గించే అద్భుత గుణాలు చాక్లెట్‌లో ఉన్నాయని చెబుతున్నారు. మన మెదడులో సెరటోనిన్ హార్మోన్ స్థాయిలను పెంచి ఆందోళనలను తగ్గిస్తుంది. మనసుకు ప్రశాంతాన్నిస్తుంది.

చాక్లెట్‌లో 'ఎల్-ఆర్జినైన్' అనే అమైనో ఆమ్లం ఉంటుంది. చాక్లెట్‌లోని ఫ్లేవనాయిడ్స్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే చర్మానికి రక్తప్రసరణను మెరుగుపరిచి చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గర్భిణిగా ఉన్నప్పుడు రోజూ 30 గ్రాముల చాక్లెట్ తీసుకోవడం వల్ల పిండం ఆరోగ్యంగా ఎదుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గర్భిణులు చాక్లెట్ తినాలని నిపుణులు చెబుతున్నారు. అయితే, మనం తినే సాధారణ చాక్లెట్స్ కంటే కూడా డార్క్ చాక్లెట్స్ చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ డార్క్ చాక్లెట్లలో చక్కెర తక్కువగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పలు పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఎప్పుడూ ఏదో ఒక చిరుతిండి తినాలని ఉన్న ఒక చిన్న చాక్లెట్ నోట్లో వేసుకోండి. ఇక అలాంటి పదార్థాల పైకి మనసు మళ్లదు. తద్వారా అధిక బరువు పెరగకుండా ఉంటారు.

### వామ్మో.. సడెన్‌గా మందులు మానేస్తున్నారా..?

## ఎంత డేంజరో తెలుసా..



మారుతున్న జీవనశైలి కారణంగా, అధిక రక్తపోటు గురించి ఫిర్యాదులు ప్రజలలో సర్వసాధారణంగా మారుతున్నాయి. అటువంటి పరిస్థితిలో, వైద్యులు నిరంతరం మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తారు. కానీ చాలా సార్లు ప్రజలు వైద్యుడిని సంప్రదించకుండా మందులు తీసుకోవడం మానేస్తారు.. ఇది చాలా ప్రమాదకరమంటున్నారు వైద్యనిపుణులు.. ఒకప్పుడు వృద్ధాప్యంలో వచ్చే అధిక రక్తపోటు సమస్య ఇప్పుడు యువకులు, మధ్య వయస్కులలో కూడా కనిపిస్తోంది. అటువంటి పరిస్థితిలో, బిపిని నియంత్రణలో ఉంచడానికి వైద్యులు నిరంతరం మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఈ మందులను నిరంతరం తీసుకోవడం చాలా ముఖ్యం. కానీ చాలా సార్లు రోగులు వైద్యుడిని సంప్రదించకుండా మందులు తీసుకోవడం మానేస్తారు.. ఇది అనేక సమస్యలకు దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో, గుండె, మెదడు, మూత్రపిండాలు, కళ్ళు తీవ్రంగా ప్రభావితమవుతాయి. దీని వల్ల ఎలాంటి నష్టం జరుగుతుంది.. వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. అధిక రక్తపోటు కారణంగా, రక్త నాళాలలో ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, మీరు అధిక రక్తపోటుకు మందు తీసుకోవడం ఆపివేస్తే, అది గుండె, మెదడు, మూత్రపిండాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.. నిరంతర అధిక రక్తపోటు కారణంగా అవి దెబ్బతింటాయి. ఇది జీవితాంతం సమస్యలకు కారణం కావచ్చు. అకస్మాత్తుగా మందులు ఆపివేసిన తర్వాత, రోగికి తలనొప్పి, తలతిరగడం, భయము, ఛాతీ నొప్పి, వేగవంతమైన హృదయ స్పందన, కాళ్ళలో వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండవచ్చు.. ఇలాంటి పరిస్థితుల్లో పరిస్థితి మరింత దిగజారిపోయే అవకాశం ఉంది. రోగిని వెంటనే ఆసుపత్రిలో చేర్చాల్సి రావచ్చు..

### మెదడు రక్తస్రావం లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం

ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి మాట్లాడుతూ.. అధిక రక్తపోటు మందులను ఆపడం ద్వారా మెదడు రక్తస్రావం లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. కొన్నిసార్లు రోగి అకస్మాత్తుగా మూర్ఛపోవడం, శరీరంలోని ఏదో ఒక భాగంలో బలహీనత లేదా మాట్లాడటంలో ఇబ్బంది గురించి ఫిర్యాదు చేయడం ప్రారంభిస్తాడు. అధిక రక్తపోటు మందులను అకస్మాత్తుగా ఆపడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది.. ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కిడ్నీ వైఫల్యం కూడా సంభవించవచ్చు. అకస్మాత్తుగా మందులను ఆపడం వల్ల రక్తపోటును నియంత్రించడం కష్టమవుతుంది.. మందుల ప్రభావం కూడా తగ్గుతుంది.


### ప్రజలు మందులను ఎందుకు మానేస్తారు..

చాలా సార్లు రోగులు తమ రక్తపోటు ఇప్పుడు సాధారణమైందని భావిస్తారని, కాబట్టి వారికి మందులు అవసరం లేదని సొంతంగా నిర్ణయం తీసుకుంటారని డాక్టర్ సుభాష్ వివరించారు. కొంతమంది మందుల దుష్ప్రభావాలకు భయపడి మందులు తీసుకోవడం మానేస్తారు. కొంతమంది మతిమరుపు లేదా నిర్లక్ష్యం కారణంగా అధిక బిపి మందులు తీసుకోవడం మానేస్తారు. కొన్ని సందర్భాల్లో, ప్రజలు ఇంటి లేదా ఇతర పద్ధతులపై ఆధారపడటం ద్వారా మందులు తీసుకోవడం మానేస్తారు. చాలా సార్లు ప్రజలు సోషల్ మీడియా లేదా వారి పరిచయస్తుల నుండి సమాచారాన్ని సేకరించడం ద్వారా మందులను ఆపాలని లేదా మోతాదును తగ్గించాలని నిర్ణయించుకుంటారని.. పేర్కొన్నారు.

### వైద్యుడిని సంప్రదించండి

అధిక రక్తపోటు ఉన్న రోగులు ఎప్పుడూ స్వయంగా మందులు తీసుకోవడం ఆపకూడదు. మందులు ఆపాలనే నిర్ణయం ఎల్లప్పుడూ వైద్యుడి సలహా మేరకే తీసుకోవాలి. మందుల దుష్ప్రభావాల గురించి వైద్యుడితో మాట్లాడండి. ఏదైనా ఔషధం దుష్ప్రభావాలను కలిగి ఉంటే, ఆ మందును తీసుకోవడం ఆపండి లేదా వైద్యుడి సలహా మేరకే మోతాదును తగ్గించండి. బరువు తగ్గడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, యోగా చేయడం, ఆహారపు అలవాట్లను నియంత్రించడం వంటి మార్పులు ఉంటే, మందులను ఆపవచ్చు లేదా తగ్గించవచ్చు.. కానీ ఈ పనులు కూడా వైద్యుడి పర్యవేక్షణలో చేయాలి.. కావున.. సైలెంట్ కిల్లర్ హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు) గురించి బాధపడుతుంటే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించండి..

## ఆకులతో ఆరోగ్యం!



ఆయుర్వేదంలో 'నేరేడు'ది ప్రత్యేక స్థానం. దీని పండ్లు మాత్రమే కాదు.. ఆకులు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అనేక ఔషధ గుణాలతో నిండిన నేరేడు ఆకులు.. వివిధ వ్యాధులను నివారించడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. నేరేడు ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా మారుతాయి. వీటిలోని ఆయుర్వేద సమ్మేళనాలు.. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. నేరేడు ఆకుల కషాయం తాగితే.. విరేచనాలు ఇట్టే తగ్గిపోతాయి. కాలేయం పనితీరు కూడా మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలూ తగ్గిపోతాయి. నేరేడు ఆకుల్లో యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలం. ఇవి రక్తంలో చక్కెర విడుదలను నియంత్రిస్తాయి. దాంతో, షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలా.. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుతాయి. భోజనానికి ముందు.. ఓ టీస్పూన్ నేరేడు ఆకుల రసాన్ని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. నేరేడు ఆకుల రసంలో కొద్దిగా ధనియాలు వేసి తాగితే.. జ్వరం తగ్గిపోతుంది.

# డెబిట్ కార్డుపై ప్రమాద బీమా- పరిహారం చెల్లించని బ్యాంకు, ఇన్సూరెన్స్ కంపెనీలకు ఫైన్




డెబిట్ కార్డుపై ప్రమాద బీమా- బాధిత కుటుంబానికి పరిహారాన్ని చెల్లించేందుకు బ్యాంకు, బీమా కంపెనీ కొర్రీలు- దీనితో ఫైన్ వేసిన కోర్టు మనలో చాలా మంది వద్ద బ్యాంకు డెబిట్ (ఏటీఎం) కార్డులు ఉంటాయి. అయితే ఆ కార్డులతో పాటు ప్రమాద బీమా పాలసీ జారీ అవుతుందనే విషయం చాలా మందికి తెలియదు. ఇందుకుగానూ డెబిట్ కార్డుల కస్టమర్ల నుంచి వార్షిక ఛార్జీలతో పాటు వస్తుసేవల పన్ను (జీఎస్టీ)ను బ్యాంకులు వసూలు చేస్తాయి. ఆ 'ఆన్ టూ ది యూజర్‌ర్డు వినియోగంలో ఉండగా బ్యాంకు ఖాతాదారుడు రోడ్డు, రైలు, విమాన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే, అతడి నామినీకి బీమా పరిహారాన్ని చెల్లిస్తారు. అయితే ఓ కేసులో డెబిట్ కార్డు యూజర్ ఒకరు ప్రమాదంలో చనిపోగా, ఆయన నామినీకి పరిహారాన్ని చెల్లించేందుకు బ్యాంకు, బీమా సంస్థ నిరాకరించాయి. అంతేకాదు రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఎదుట కుంటిసాకులను చూపించాయి. ఇంతకీ ఆ ఏమిటీ కేసు చివరికి ఏం జరిగింది దీని నుంచి ప్రతీ డెబిట్ కార్డు యూజర్ నేర్చుకోవాల్సిన అంశాలు ఏమిటి అనేది ఇప్పుడు చూద్దాం.అసలు ఏమైందిహిమాచల్‌ప్రదేశ్‌లోని బద్దీ పట్టణానికి చెందిన బల్దేవ్ భాటియా కుమారుడు జగత్ ప్రకాశ్. పట్టణంలోనియాక్సిస్‌బ్యాంక్ బ్రాంచ్ లో జగత్ ప్రకాశ్‌కు ఖాతా ఉంది. రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా కవరేజీ సదుపాయంతో కూడిన ఒక డెబిట్ (ఏటీఎం) కార్డును ఆయనకు యాక్సిస్‌బ్యాంకు మంజూరు చేసింది. ఆ ప్రమాద బీమా పాలసీని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ ద్వారా జగత్ ప్రకాశ్‌కు బ్యాంకు జారీ చేసింది. 2017సంవత్సరం సెప్టెంబరు 18న రోడ్డు ప్రమాదంలో జగత్ ప్రకాశ్ చనిపోయారు. దీనికి కొన్ని రోజుల ముందు వరకు కూడా డెబిట్ కార్డును ఆయన ఉపయోగించారు. అంటే ప్రమాద బీమా పరిహారాన్ని పొందేందుకు జగత్ ప్రకాశ్ కుటుంబానికి అర్హత ఉంది. అందుకే జగత్ ప్రకాశ్ మరణం తర్వాత బీమా పరిహారం కోసం యాక్సిస్ బ్యాంకుతో పాటు న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి బల్దేవ్ భాటియా దరఖాస్తు సమర్పించారు. అయితే బ్యాంకు, బీమా కంపెనీ రెండూ పరిహారాన్ని చెల్లించడానికి నో చెప్పాయి.నో నో బ్యాంకు, బీమా కంపెనీ వాదనతమకు న్యాయం చేయాలంటూ హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో ఉన్న జిల్లా వినియోగదారుల కమిషన్‌ను జగత్ ప్రకాశ్ కుటుంబీకులు ఆశ్రయించారు. అక్కడ కూడా వారి విన్నపం తిరస్కరణకు గురైంది. ఈమేరకు 2024 మార్చి 27న జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలను హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌లో జగత్ ప్రకాశ్ కుటుంబీకులు సవాల్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఎదుట యాక్సిస్ బ్యాంకు, న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ ప్రతినిధులు వినిపించిన వాదనల గురించి ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిందే. "మేం ఖాతాదారుడికి, అతడి నామినీకి బ్యాంకింగ్ సౌకర్యాలను మాత్రమే కల్పిస్తాం. ఆ ప్రమాద బీమా పాలసీని మంజూరు చేసిన బీమా కంపెనీయే పరిహారాన్ని చెల్లించాలి. డెబిట్ కార్డు యూజర్‌కు ప్రమాదం జరిగాక, 90 రోజుల్లోపు మాకు బాధిత కుటుంబం సమాచారాన్ని ఇవ్వలేదు. అందుకే ఈ క్లెయిమ్ చెల్లదు" అని యాక్సిస్ బ్యాంకు వాదించింది. "జగత్ ప్రకాశ్ కుటుంబం నుంచి మాకు ప్రమాద బీమా క్లెయిమ్ అప్లికేషన్ ఏదీ అందలేదు. మరణించిన వ్యక్తికి (జగత్ ప్రకాశ్‌కు) ప్రమాద బీమా కవర్ ఉందని కూడా నిరూపితం కాలేదు. అందుకే బీమా పరిహారాన్ని చెల్లించే బాధ్యత మాపై లేదు" అని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ తేల్చి చెప్పింది.బ్యాంకు, బీమా కంపెనీ వాదనలన్నీ తూచ్‌ఈ అంశంపై హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఇంద్ర సింగ్ మెహతా కీలక ఆదేశాలు ఇచ్చారు. ఆయన జారీ చేసిన ఆర్డర్స్ ప్రకారం, మరణించిన వ్యక్తి (జగత్ ప్రకాశ్) ప్రమాదానికి గురికావడానికి కొన్ని రోజుల ముందు వరకు డెబిట్ కార్డును ఉపయోగించారు. దీంతో ప్రమాద బీమా కవరేజీ యాక్టివ్‌గా ఉండగానే జగత్ ప్రకాశ్ చనిపోయారని నిర్ధరించారు. జగత్ ప్రకాశ్ మరణించాక 90 రోజుల్లోగా తమకు సమాచారాన్ని ఇవ్వలేదనే బ్యాంకు వాదన తప్పు అని తేలింది. ఎందుకంటే జగత్ ప్రకాశ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వెంటనే కేసు, ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. ఆ రెండు ధ్రువపత్రాలను బ్యాంకుకు జగత్ ప్రకాశ్ కుటుంబీకులు సమర్పించారు. ఈ ఆధారాలన్నీ ఉన్నా ప్రమాద బీమా కవర్ గడువు ముగిసిందని బ్యాంకు వాదించడం సరికాదని జస్టిస్ ఇంద్ర సింగ్ మెహతా పేర్కొన్నారు. ఆ డెబిట్ కార్డుపై ఉన్న రూ.5 లక్షల ప్రమాద బీమాకు 9 శాతం వార్షిక వడ్డీని కలిపి జగత్ ప్రకాశ్ కుటుంబానికి చెల్లించాలని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీని ఆదేశించారు. ఈ కేసు వల్ల 2017 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు జగత్ ప్రకాశ్ మెహతా తెలిపారు. ఇందుకుగానూ బ్యాంకు, బీమా కంపెనీ రెండూ కలిసి బాధిత ఫ్యామిలీకి నష్టపరిహారంగా అదనంగా రూ.1 లక్ష కూడా చెల్లించాలని నిర్దేశించారు. గత కొన్నేళ్లుగా ఈ కేసు అప్పీళ్ల కోసం లీగల్ ఖర్చులు చేయాల్సి వచ్చినందుకు జగత్ ప్రకాశ్ కుటుంబానికి మరో రూ.50 వేలు సైతం చెల్లించాలన్నారు. యాక్సిస్ బ్యాంక్, న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ సంయుక్తంగా 45 రోజుల్లోగా బాధిత కుటుంబానికి రూ.6.50 లక్షలు చెల్లించాలన్నారు.

# కారు కొనాలా మీకో గుడ్ న్యూస్- ఆ ఎఫెక్ట్‌తో రూ.1.45లక్షలు తగ్గింపు!



కార్ల ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించిన టాటా సంస్థ ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా కీలక నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన లాభాన్ని కస్టమర్లకు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తమ కార్ల ధరలను తగ్గించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. కొత్త ధరలు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు వెల్లడించింది. గరిష్ఠంగా రూ.1.45 లక్షల వరకు తగ్గించనున్నట్లు అనౌన్స్ చేసింది.ఒక్కో కారుపై ఒక్కో తగ్గింపు ధరటాటా కంపెనీ వ వివరాల ప్రకారం, టాటా చిన్న కారు టియాగోపై రూ.75వేల తగ్గింపు ఉంటుంది. టిగోర్‌పై రూ.80 వేలు, ఆల్ట్రోజ్‌పై రూ.1.10 లక్షల తగ్గింపు ఉండనుంది. కాంపాక్ట్ ఎస్‌యూవీ పంచ్‌పై రూ.85వేలు, నెక్సాన్‌పై రూ.1.55 లక్షల తగ్గింపు ఉంటుంది. మిడ్ సైజ్ మోడల్ కర్వ్‌పై రూ.65వేలు తగ్గించనుంది. మియం ఎస్‌యూవీలు హారియర్‌పై రూ.1.40 లక్షలు, సఫారీపై రూ.1.45 లక్షల తగ్గింపు ఉండనుంది.అయితే తాము కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సంస్కరణలను పూర్తిగా గౌరవిస్తున్నామని టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు. జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన లాభాన్ని ఎటువంటి కోత లేకుండా వినియోగదారులకే పూర్తిగా అందజేస్తున్నామని చెప్పారు. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చే ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గింపు వల్ల వ్యక్తిగత రవాణా సౌకర్యాలుమరింతచౌకగా ఉంటా యనిఅన్నారు.సులభంగా కస్టమర్లకుప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు.మరోవైపు, జీఎస్టీ శ్లాబులమార్పులతోచిన్నకార్లకు డిమాండ్ గణనీయంగా పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో 4 మీటర్ల కంటే తక్కువ పొడవున్న కార్లపై పన్ను భారం 10శాతంతగ్గనుంది.ఇప్పటికే ప్రభుత్వం ఆదాయపు పన్నులో రూ.12 లక్షల వరకు ఉపశమనం ఇవ్వడం, వడ్డీరేట్లు తగ్గడంతో ఆటోమొబైల్ రంగం పుంజుకోవడానికి అనువైన పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు జీఎస్టీ కోత ఈ జోరును మరింత పెంచనుంది. 1500 సీసీలోపు ఉన్న డీజిల్, డీజిల్ హైబ్రిడ్ కార్లు, 1200 సీసీలోపు పెట్రోల్, పెట్రోల్ హైబ్రిడ్, సీఎన్‌జీ, ఎల్‌పీజీ కార్లకు కొత్త పన్ను శ్లాబ్ ప్రకారం సెస్సు కాకుండా 18శాతం ట్యాక్స్ పడనుంది. ఉదాహరణకు టాటా ఆల్ట్రోజ్, మారుతీ సుజుకీ, హ్యుందాయ్ ఐ10, ఐ20, రెనో క్విడ్ వంటి వాహనాల ధరలు తగ్గనున్నాయి. గతంలో ఈ వాహనాలపై 28శాతం పన్ను, ఇంధనం, ఇంజిన్ సామర్థ్యాన్ని బట్టి 1-3శాతం సెస్సు విధించేవారు.న్నకారు ధరలు రూ.6-10 లక్షల మధ్య అనుకొంటే ప్రభుత్వ నిర్ణయంతో వినియోగదారులకు రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు మిగలనుంది. కాకపోతే కంపెనీలు ఎటువంటి కారణాలు చెప్పకుండా జీఎస్టీ లబ్ధిని వినియోగదారులకు బదలాయించాల్సి ఉంటుంది. మోటార్ సైకిళ్లలో అత్యధిక మంది వినియోగించే బజాజ్ పల్సర్, హీరో స్ప్లెండర్ వంటి వాహనాలపై జీఎస్టీ కూడా 28 నుంచి 18 శాతానికి తగ్గనుంది.

# వెండి కొనుగోళ్లపై ఇకపై కొత్త రూల్స్- నుంచి వరకు సెప్టెంబరులో మారనున్న నిబంధనలు ఇవే!



ఐటీఆర్ ఫైలింగ్ నుంచి ఎఫ్‌డీ వడ్డీ రేట్లు వరకు- సెప్టెంబరు నెల ఫైనాన్సియల్ డెడ్‌లైన్స్ ఇవే!2025 సెప్టెంబర్ నుంచి దేశంలో పలు ఆర్థిక నిబంధనలు మారిపోనున్నాయి. ఈ మార్పులు వ్యక్తిగతంగా, అలాగే వ్యాపార రంగంలో ఉన్నవారిపైనా ప్రభావం చూపించే అవకాశం ఉంది. ఐటీఆర్ రిటర్న్ దాఖలు చేయడం, యూపీఎస్ ఎంపిక, సిల్వర్ హాల్ మార్కింగ్, ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు నియమాలు వంటి ముఖ్యమైన నిబంధనలు ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్‌లో మారనున్న ఆర్థిక నియమాలు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.ఐటీఆర్ రిటర్నులు దాఖలుకు గడువు2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను (ఐటీ) రిటర్నులు దాఖలు చేయడానికి తొలుత 2025 జులై 31 వరకు గడువు ఉండేది. దాన్ని సెప్టెంబరు 15 వరకు పెంచుతున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) మే 27న ప్రకటించింది. సాధారణంగా ఐటీ రిటర్నులను దాఖలు చేయడానికి గడువు ప్రతి ఏటా జులై 31న ముగుస్తుంది.యూపీఎస్ ఎంపికఅర్హత కలిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)ను ఎంచుకోవడానికి చివరి తేదీని 2025 సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. వాస్తవానికి ఈ గడువు 2025 జూన్ 30తో ముగియాల్సింది. కానీ నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్ పీఎస్) నుంచి యూపీఎస్‌కు మారాలా వద్దా అని నిర్ణయించుకునే అవకాశాన్ని మరింత మంది ఉద్యోగులకు అందించడానికి ఈ గడువును ప్రభుత్వం పెంచింది. 025 జులై 20 నాటికి 31,555 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు యూపీఎస్‌లో చేరారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జులై 20 నాటికి 7,253 క్లెయిమ్‌లు అందగా, వాటిలో 4,978 క్లెయిమ్‌లను యూపీఎస్ కింద ప్రయోజనాల చెల్లింపు కోసం ప్రాసెస్ చేశామని తెలిపింది. ఈ మేరకు లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.సిల్వర్ హాల్ మార్కింగ్‌సెప్టెంబర్ 1 నుంచి సిల్వర్ కొనుగోలు విషయంలో కస్టమర్లకు రెండు ఆప్షన్లు ఉంటాయి. హాల్ మార్క్ ఉన్న వెండి లేదా హాల్ మార్క్ లేని వెండి కొనుగోలు చేసుకునే అవకాశం కస్టమర్లకు లభిస్తుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) వెండి ఆభరణాలకు హాల్ మార్కింగ్ సౌకర్యాలను అందించాలని నిర్ణయం తీసుకుంది. అయితే ఇది మొదట తప్పనిసరి కాకుండా, ఆటోమేటిక్‌గా అమలు అవుతుంది. కొన్నేళ్ల క్రితం పసిడి ఆభరణాలకు ప్రవేశపెట్టినట్లే, వెండి విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కస్టమర్లు తమకు నచ్చినట్లుగా హాల్ మార్క్ ఉన్న లేదా లేని వెండి ఆభరణాలను కొనుగోలు చేయవచ్చు.ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ నియమాలుస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ నుంచి అమలులోకి వచ్చే దాని క్రెడిట్ కార్డ్ నియమాలను సవరించింది. సెప్టెంబర్ 1 నుంచి లైఫ్ స్టైల్ హోమ్ సెంటర్ ఎస్‌బీఐ కార్డు, లైఫ్ స్టైల్ హోమ్ సెంటర్ ఎస్‌బీఐ కార్డ్ సెలెక్ట్, లైఫ్ స్టైల్ హోమ్ సెంటర్ ఎస్‌బీఐ కార్డ్ ప్రైమ్ కార్డ్ హోల్డర్లకు డిజిటల్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్ లు, వ్యాపారులు, ప్రభుత్వ లావాదేవీల ద్వారా చేసిన కొనుగోళ్లపై రివార్డ్ పాయింట్లు సెప్టెంబరు 1నుంచి రావు.అలాగే సెప్టెంబర్ 16 నుంచి ప్రారంభమయ్యే అన్ని కార్డ్ ప్రొటెక్షన్ ప్లాన్ (సీపీపీ) ఎస్‌బీఐ కార్డ్ కస్టమర్లు వారి సంబంధిత పునరుద్ధరణ గడువు తేదీల ఆధారంగా ఆటోమేటిక్‌గా అప్డేట్ అయిన ప్లాన్ వేరియంట్లకు మారుతారు. కార్డ్ ప్రొటెక్షన్ ప్లాన్ మూడు ఆప్షన్లలో వస్తుంది. క్లాసిక్, ప్రీమియం, ప్లాటినం ఎంపికలు ఉంటాయి. ఈ ప్లాన్ల పునరుద్ధరణ ధరలు క్లాసిక్‌కు రూ. 999, ప్రీమియంకు రూ. 1,499, ప్లాటినంకు రూ. 1,999కి పెంపు చేశారు.ఫిక్స్‌డ్ డిపాజిట్లు రేట్లుఆఇండియన్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్ వంటి కొన్ని ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) మే 27న ప్రకటించింది. సాధారణంగా ఐటీ రిటర్నులను దాఖలు చేయడానికి గడువు ప్రతి ఏటా జులై 31న ముగుస్తుంది.యూపీఎస్ ఎంపికఅర్హత కలిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)ను ఎంచుకోవడానికి చివరి తేదీని 2025 సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. వాస్తవానికి ఈ గడువు 2025 జూన్ 30తో ముగియాల్సింది. కానీ నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్ పీఎస్) నుంచిబ్యాంకులు ప్రస్తుతం ప్రత్యేక టెన్యూర్ ఎఫ్ డీ ప్లాన్ లను అందిస్తున్నాయి. ఇండియన్ బ్యాంక్ 444 రోజులు, 555 రోజుల కాలపరిమితి గల ఎఫ్ డీ ప్లాన్ లకు చివరి తేదీ సెప్టెంబర్ 30గా నిర్ణయించింది. ఐడీబీఐ బ్యాంక్ 444, 555, 700 రోజుల ప్రత్యేక ఫిక్స్ డ్ డిపాజిట్ ప్లాన్‌లలో పెట్టుబడి పెట్టడానికి సెప్టెంబర్ 30వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించింది.ఆ

# రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈ-బైకులు




మార్కెట్‌లోకి రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎలక్ట్రిక్ టూవీలర్లు రాబోతున్నాయి. వచ్చే ఏడాది ఫ్లైయింగ్ ఫ్లీ బ్రాండ్ పేరిట ఈ-బైకుల్ని పరిచయం చేయబోతున్నట్టు కంపెనీ మంగళవారం ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి అమ్మకాలు షురూమార్కెట్‌లోకి రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎలక్ట్రిక్ టూవీలర్లు రాబోతున్నాయి. వచ్చే ఏడాది ఫ్లైయింగ్ ఫ్లీ బ్రాండ్ పేరిట ఈ-బైకుల్ని పరిచయం చేయబోతున్నట్టు కంపెనీ మంగళవారం ప్రకటించింది. ఇక్కడ జరుగుతున్న గ్లోబల్ టూవీలర్ ఎగ్జిబిషన్ ఈఐసీఎంఏలో ఫ్లైయింగ్ ఫ్లీ ఎస్6ను రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రదర్శించింది.ఈ సందర్భంగా సంస్థ సీఈవో, ఐషర్ మోటర్స్ లిమిటెడ్ ఎండీ బీ గోవిందరాజన్ పీటీఐ వీడియోస్‌తో మాట్లాడుతూ.. 2026లో తొలుత ఫ్లైయింగ్ ఫ్లీ సీ6, ఆ తర్వాత ఎస్6 మాడళ్లను యూరప్ దేశాల్లో విడుదల చేస్తామన్నారు. ఆ తర్వాత భారతీయ మార్కెట్‌లోకి తెస్తామని చెప్పారు

# బంగారం, వెండి కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్.. ఒకేరోజు ధర ఎంత తగ్గాయంటే..



గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల బంగారం ధరలు సరికొత్త రికార్డులను చేరాయి. ప్రస్తుతం డిమాండ్ తగ్గడంతో ధరలు ఊరటనిస్తున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో బలహీనమైన సంకేతాల మధ్య మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1200 తగ్గి తులం రూ.1,24,100కి చేరింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల బంగారం ధరలు సరికొత్త రికార్డులను చేరాయి. ప్రస్తుతం డిమాండ్ తగ్గడంతో ధరలు ఊరటనిస్తున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో బలహీనమైన సంకేతాల మధ్య మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1200 తగ్గి తులం రూ.1,24,100కి చేరింది. ఇక 22 క్యారెట్ల పసిడి ధర సైతం రూ.1200 తగ్గి తులానికి రూ.1,23,500కి చేరుకుంది. అదే సమయంలో వెండి రూ.2500 తగ్గి కిలోకు రూ.1,51,500కి పతనమైందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. యూఎస్ ఫెడలర్ రిజర్వ్‌కు చెందిన అధికారులు చేసిన వ్యాఖ్యలు డిసెంబర్ నెలలో వడ్డీ రేట్ల తగ్గింపు ఆశలపై నీళ్లు చల్లనట్లయ్యిందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు.వడ్డీ రేట్ల తగ్గింపు వార్తలను తోసిపుచ్చడంతో బంగారం ధరలు మంగళవారం తగ్గాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. ఆరు కరెన్సీల డాలర్ ఇండెక్స్ 0.12శాతం పెరిగి మూడు నెలల గరిష్ట స్థాయి 99.99కి చేరుకుంది. ఇది బంగారం, వెండి ధరలపై ఒత్తిడిని పెంచింది. విదేశీ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ 0.2శాతం తగ్గి 3,993.65 డాలర్లకు చేరింది. వెండి దాదాపు ఒకశాతం తగ్గి ఔన్సుకు 47.73 డాలర్లకు పడిపోయింది. కోటక్ సెక్యూరిటీస్‌లో కమోడిటీ రీసెర్చ్‌కు చెందిన కైనాట్ చైన్వాలా మాట్లాడుతూ.. మార్కెట్ దృష్టి రాబోయే రాబోయే ఏడీపీ ఉపాధి, ఐఎస్ఎం పీఎంఐ డేటాపై కేంద్రీకృతమై ఉందని తెలిపారు. డిమాండ్ బలహీనపడడం, బంగారంపై చైనా పన్ను ప్రోత్సాహకాలను ఉపసంహరించుకోవడం సెంటిమెంట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.

# జీఎస్టీ తగ్గింపు.. 27 శాతం పెరిగిన బజాజ్ ఫైనాన్స్ రుణాలు..!




భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ నాన్-బ్యాంకింగ్ రుణదాత, బజాజ్ ఫిన్‌సర్వ్‌లో భాగమైన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఈ పండుగ సీజన్‌లో వినియోగ ఫైనాన్స్‌లో పెరుగుదల కనిపించింది. భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ నాన్-బ్యాంకింగ్ రుణదాత, బజాజ్ ఫిన్‌సర్వ్‌లో భాగమైన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఈ పండుగ సీజన్‌లో వినియోగ ఫైనాన్స్‌లో పెరుగుదల కనిపించింది. రికార్డు స్థాయిలో బజాజ్ ఫైనాన్స్ రుణాల్లో 27 శాతం పెరుగుదల కనిపించింది. జీఎస్టీ సంస్కరణలు, వ్యక్తిగత ఆదాయ పన్నుల్లో మార్పుల కారణంగా కొనుగోళ్లు పెరిగాయి. ఈ క్రమంలో ఈ ఏడాది సెప్టెంబర్ 22 స్క్రీన్‌ల కోసం రుణాలు కంపెనీ ద్వారా ఫైనాన్స్ చేసిన మొత్తం టీవీలలో 71 శాతం వాటాను కలిగి ఉన్నాయి. గత సంవత్సరం ఇది 67 శాతంగా ఉంది. మొబైల్ ఫోన్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, నుంచి అక్టోబర్ 26వ తేదీ వరకు సుమారు 63 లక్షల రుణాలను పంపిణీ చేసింది. ఇక కొత్తగా 23 లక్షల కొత్త కస్టమర్లను సంపాదించింది."రోజువారీ ఉత్పత్తుల ధరలను తగ్గించడంతో లక్షలాది మధ్య, తక్కువ ఆదాయ కుటుంబాలు ఎక్కువ ఖర్చు చేయడానికి దోహదం చేసింది. వినియోగ రుణాల పంపిణీలో 27 శాతం అధిక పంపిణీలో సానుకూల ప్రభావం చూపించింది. మెరుగైన జీవనశైలి కోసం వినియోగదారులు ఎక్కువ నాణ్యత ఉండే వస్తువులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ పండుగ సీజన్‌లో మా కొత్త కస్టమర్లలో సగానికి పైగా కొత్తగా క్రెడిట్ పొందారు. అధికారిక ఆర్థిక వ్యవస్థ నుంచి చాలా మంది మొదటి లోన్ తీసుకుంటున్నారు. బజాజ్ ఫైనాన్స్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, 4,200 ప్రదేశాలలో 2,39,000 క్రియాశీల పంపిణీ పాయింట్ల వద్ద మేము ఆర్థిక చేరికను మరింతగా పెంచడం.. వినియోగదారుల పెరుగుదలకు శక్తినివ్వడం కొనసాగిస్తున్నాము అని బజాజ్ ఫైనాన్స్ చైర్మన్ సంజీవ్ బజాజ్ అన్నారు.టీవీలు, ఎయిర్ కండిషనర్లకు తక్కువ జీఎస్టీ విధించడంతో బెస్ట్ బ్రాండ్స్‌ను కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు వీలు కలిగింది. టీవీలకు కన్స్యూమర్ ఫైనాన్సింగ్ స్పష్టమైన ప్రీమియమైజేషన్ ధోరణిని చూసింది. 40-అంగుళాలు, అంతకంటే ఎక్కువ స్క్రీన్‌ల కోసం రుణాలు కంపెనీ ద్వారా ఫైనాన్స్ చేసిన మొత్తం టీవీలలో 71 శాతం వాటాను కలిగి ఉన్నాయి. గత సంవత్సరం ఇది 67 శాతంగా ఉంది. మొబైల్ ఫోన్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఫర్నిచర్, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్‌లు, అనేక ఇతర వినియోగ-ఆధారిత వర్గాల ఫైనాన్సింగ్‌లో గణనీయమైన ఉనికిని చాటుకున్నాం అని సంజీవ్ బజాజ్ చెప్పుకొచ్చారు.బజాజ్ ఫైనాన్స్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, ఆన్-గ్రౌండ్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ల ద్వారా 110 మిలియన్ల కస్టమర్ ఫ్రాంచైజీకి సేవలు అందిస్తోందని ఆయన తెలిపారు. జూన్ 30, 2025 నాటికి 75.1 మిలియన్ల నికర ఇన్‌స్టాల్‌లతో బజాజ్ ఫిన్‌సర్వ్ యాప్ వేగవంతమైన సేవలను అందిస్తోందన్నారు. సెప్టెంబర్‌లో ప్రధాని వ్యవస్థ నుంచి చాలా మంది మొదటి లోన్ తీసుకుంటున్నారు. బజాజ్ ఫైనాన్స్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, 4,200 ప్రదేశాలలో 2,39,000 క్రియాశీల పంపిణీ పాయింట్ల వద్ద మేము ఆర్థిక చేరికను మరింతగా నరేంద్ర మోదీ ఆవిష్కరించిన నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణలు 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' ప్రారంభానికి గుర్తుగా నిలిచాయని సంజీవ్ బజాజ్ తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 06 - 11 - 2025



## చైతూ సరసన సంక్రాంతికి వస్తున్నాం బ్యూటీ.. ఫస్ట్ లుక్ అదుర్స్!

తండేల్ మూవీ తర్వాత అక్కినేని హీరో నాగచైతన్య భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ మూవీ కోసం కార్తీక్ దండుతో ఆయన జతకట్టారు. చైతూ కెరీర్‌లో 24వ చిత్రంగా రానున్న ఈ సినిమాను ఎన్‌సీ24 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్నారు. అడ్వంచరస్ మైథాలజీ చిత్రంగా రానున్న ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ మూవీకి సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలో సంక్రాంతికి వస్తున్నాం బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ అడ్వెంచరస్ మూవీలో దక్ష పాత్రలో మెప్పించనుంది. తాజాగా రిలీజైన పోస్టర్ చూస్తుంటే పురావస్తు శాఖలో శాస్త్రవేత్తగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం మూవీలోనూ ఐపీఎస్ ఆఫీసర్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఈ సారి మరో డిఫరెటంట్ రోల్‌తో అభిమానులను అలరించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.



## సుధీర్ బాబుకి జటిలమైన పరీక్ష

ఈ వారం విడుదలవుతున్న వాటిలో బడ్జెట్ పరంగా పెద్ద సినిమా జటాధరనే. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ హారర్ కం డివోషనల్ డ్రామా కోసం బాలీవుడ్ నిర్మాతలు గట్టిగానే ఖర్చు పెట్టారు. ప్యాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇటీవలే జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుధీర్ బాబు మనసు విప్పి మాట్లాడిన నిజాలు మూవీ లవర్స్ ని ఆకట్టుకున్నాయి. లేనిపోని భేషజాలు హీరోయిజం చూపించకుండా ఉన్నది ఉన్నట్టు చెప్పేసి తను ఎంత కష్టపడింది చెప్పుకొచ్చాడు. అయితే జటాధరకు బయట పెద్దగా బజ్ లేదు. ట్రైలర్ విజువల్స్ బాగానే ఉన్నా జనాలకు పూర్తి స్థాయిలో రీచ్ కాలేకపోయాయి.ఈ నేపథ్యంలో దీని మీద బోలెడు ఆశలు పెట్టుకున్న సుధీర్ బాబుకి బాక్సాఫీస్ వద్ద జటిలమైన పరీక్షే ఎదురు కానుంది. ఎందుకంటే జటాధరా సోలోగా రావడం లేదు. కాంపిటీషన్ లో రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ ఉంది. దీని మీద హీరోయిన్ ఇమేజ్, జానర్ ఎఫెక్ట్ వల్ల ఓ మోస్తరు బజ్ ఉంది. విష్ణు విశాల్ డబ్బింగ్ మూవీ ఆర్యన్ మీద హైప్ రావడం అనుమానమే. తిరువీర్ ది గ్రేటెస్ట్ ప్రీ వెడ్డింగ్ షో కూడా హైప్ సమస్యతో ఇబ్బంది పడుతోంది. సో ఎలా చూసుకున్నా మాస్ ఆడియన్స్ కి ఫస్ట్ ఛాయస్ అయ్యేందుకు జటాధరాకు అవకాశాలున్నాయి. కాకపోతే టాక్ పాజిటివ్ గా రావాల్సిన అవసరం చాలా ఉంది. ఇది కనక నెగ్గితే సుధీర్ బాబుకి మళ్ళీ మార్కెట్ ఓపెనవుతుంది. గత కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి. హరోంహర ఒకటే కొంచెం పర్వాలేదనిపించుకుంది కానీ మరీ అద్భుతాలేం చేయలేదు. సో జటాధరా సక్సెస్ అయితే తిరిగి అవకాశాలు ఊపందుకుంటాయి.

## బాలీవుడ్ అడల్ట్ కామెడీ 'మస్తీ 4' ట్రైలర్ విడుదల

బాలీవుడ్ అడల్ట్ కామెడీ ఫ్రాంచైజీ 'మస్తీ' నుంచి మరో కొత్త చిత్రం రాబోతుంది. బాలీవుడ్ హీరోలు రితేశ్ దేశ్‌ముఖ్, వివేక్ ఒబెరాయ్, ఆఫ్తాబ్ శివదాసాని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మస్తీ 4'. ఈ సినిమాకు మిలన్ జవేరి దర్శకత్వం వహిస్తుండగా.. శ్రేయ శర్మ, రూహి సింగ్, ఎల్నాజ్ నోరౌజి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.






## తొలి మెరుపు ఏంటో మరి? దుల్కర్ సల్మాన్ కాంత నుంచి కొత్త పోస్టర్

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది మరికొద్దిసేపట్లో క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## విజయ్‌తో ఎంగేజ్‌మెంట్.. టాక్ షోలో దొరికిపోయిన రష్మిక!



ఈ ఏడాది వరుస సినిమాలతో దూసుకెళ్తోన్న బ్యూటీ రష్మిక మందన్నా. ఇప్పటికే ఛావాతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన ఈ బ్యూటీ.. ఇటీవలే థామా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం రష్మిక నటించిన ది గర్ల్‌ఫ్రెండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మూవీ ప్రమోషన్లతో బిజీగా ఉంది ముద్దుగుమ్మ. ఈ సినిమా నవంబర్ 7న థియేటర్లలో సందడి చేయనుంది. ది గర్ల్‌ఫ్రెండ్ మూవీ ప్రమోషన్లలో భాగంగా రష్మిక తాజాగా టాలీవుడ్ టాక్ షోకు హాజరైంది. నటుడు జగపతిబాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము..నిశ్చయమ్మురా టాక్ షోలో సందడి చేసింది. ఈ షోలో పాల్గొన్న రష్మిక చేతికి రెండు ఉంగరాలు కనిపించడంతో అందరి దృష్టి వాటిపై పడింది. ఈ సందర్భంగా రష్మికను జగపతిబాబు సరదాగా ఆటపట్టించారు. దళపతి విజయ్, విజయ్ సేతుపతి, విజయ్ దేవరకొండతో ఫ్రెండ్‌షిప్, విజయ్ సేతుపతి ఫ్యాన్, దళపతి విజయ్‌కి ఆల్ టైమ్ ఫ్యాన్ ఇలా విజయాన్ని సొంతం చేసేసుకున్నావా? అంటూ ఫన్నీగా మాట్లాడారు. ఆ తర్వాత చేతికి ఉన్న రింగ్స్‌ను సెంటిమెంట్‌తోనే పెట్టుకున్నావా అని జగపతిబాబు అడిగారు. దీనికి రష్మిక మాట్లాడుతూ.. అవీ చాలా ఇంపార్టెంట్ అని ముద్దుగుమ్మ చెప్పేసింది. వాటిలో ఒక రింగ్ ఫేవరేట్ అయి ఉంటుంది.. దానికి ఓ హిస్టరీ కూడా ఉంటుందని జగపతి నవ్వుతూ అన్నారు. దీనిపై ఆడియన్స్ ఏదో గోల చేస్తున్నారు.. అదేంటో కనుక్కోండని రష్మికతో చెప్పగా.. అది తాను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నానంటూ సంతోషం వ్యక్తం చేసింది. అయితే గతనెలలో రష్మిక- విజయ్ దేవరకొండకు ఎంగేజ్‌మెంట్ జరిగిందని వార్తలొచ్చాయి. కానీ ఈ విషయాన్ని ఎవరూ కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీంతో టాలీవుడ్ ప్రియులతో పాటు అభిమానుల్లోనూ సస్పెన్స్ నెలకొంది. ఇటీవల తరచుగా రష్మిక చేతికి ప్రత్యేక రింగ్ కనిపించడంతో నిశ్చితార్థం జరిగినట్లు ఫ్యాన్స్ ఫుల్‌గా ఫిక్సయిపోయారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332